
సాక్షి 24|7
విజయనగరం
బుధవారం 23-8-2017





బ్యాంక్ ఉద్యోగుల సమ్మె సంపూర్ణం

- స్తంభించిన రూ.200 కోట్ల లావాదేవీలు
- మూతపడిన జాతీయ బ్యాంక్‌లు 156, గ్రామీణ వికాస బ్యాంక్‌లు 73

- 2లో

లక్కవరపుకోట మండలం కల్లేపల్లి గ్రామ సమీపంలో ఒకే చోట నిర్మించిన ఆరు గుంతలు



గుంతల్లో నిధులు!


పదడుగుల పొడవు... ఆరడుగుల వెడల్పు... మూడు అడుగుల ఎత్తు పరిమాణంలో ఒక కుండీని పటిష్టంగా నిర్మిస్తే ఎంత ఖర్చవుతుంది... మహా అయితే రెండు లేదా మూడువేలు. కానీ సర్కారు సొమ్ముకదా... ఎలా నిర్మించినా రూ 9,100లు చెల్లించేశారు. ఇలా జిల్లాలో సేంద్రియ ఎరువుల గుంతల(నాడెప్) పేరుతో జరిగిన దోపిడీ ఎంతో తెలుసా... అక్షరాలా రూ. 18కోట్లు. తనవారికి లబ్ధి చేకూరేందుకు ఎన్నికోట్లయినా ఖర్చుచేసేందుకు ఈ సర్కారు వెనుకాడటంలేదు. ప్రజాధనాన్ని పప్పుబెల్లాల్లా తమ అనుయాయులకు అప్పగించేసేందుకు నాడెప్ కుండీలను అవకాశంగా తీసుకుంది. కోట్లాదిరూపాయలు వెచ్చించి నాశిరకంగా నిర్మించడం ఒక ఎత్తయితే... అసలు ఎందుకు నిర్మించారో కూడా ఎవరికీ తెలియజేయకపోవడం మరో విశేషం. ఇప్పుడు జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ పగిలిన గోడలతో అవి కనిపిస్తూ... సర్కారు పారదర్శకతను వెక్కిరిస్తున్నాయి.

లక్కవరపుకోట (శృంగవరపుకోట): మహారాష్ట్రకు చెందిన నారాయణదేవరావు పందిర పాండే అనే రైతు సేంద్రియ ఎరువుల గుంతల(నాడెప్) ఏర్పాటును ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయవంతమయ్యారు. దానిని ఆదర్శంగా తీసుకుని మన రాష్ట్రంలోనూ 2016 నుంచి ఆగమేఘాలపై వాటి నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు వెచ్చించేందుకు అనుమతులు ఇచ్చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో కోట్లాది రూపాయల ఖర్చుతో వేలాది గుంతలు ఎక్కడికక్కడే నిర్మించేశారు. అవి ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉన్నాయి.

రూ. 17.81కోట్లతో 20,055 గుంతల నిర్మాణం

జిల్లాలో 2016–17 ఆర్థిక సంవత్సరానికి సంబందించి 36,261 సేంద్రియ ఎరువుల గుంతల నిర్మాణానికి రూ 36,72,75,000తో ఉపాధిహామీ

- మిగతా 2వపేజీలో ▶



- జిల్లా తెలుగుదేశం పార్టీలో వర్గవిభేదాలు
- అశోక్ గజపతికి తెలియకుండానే జిల్లాలో కార్యక్రమాలు
- ఇన్‌చార్జ్ మంత్రి గంటాతో అంటకాగుతున్న నేతలు
- గిరిజన వర్సిటీ ప్రహరీ సాక్షిగా బయటపడ్డ గ్రూపులు
- జిల్లా మంత్రి సుజయ్ కృష్ణకు కొత్త చిక్కులు

రాజుతున్న కుంపటి!

సాక్షిప్రతినిధి, విజయనగరం:

'ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి'..అన్నట్టుంది తెలుగుదేశం పార్టీ నేతల తీరు. జిల్లాకు చెందిన మంత్రిని కాదని పక్క జిల్లా మంత్రితో అంటకాగుతుండటం దీనిని రుజువు చేస్తోంది. ఏమైతేనేం ఈ ప్రభావంతో జిల్లా తెలుగుదేశం పార్టీలో మరో కుంపటి రాజుకుంది.

ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీని వాసరావు మెప్పు కోసం జిల్లాకు చెందిన కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు లేని సమయంలో గిరిజన యూనివర్సిటీ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. ఇప్పటికే ఇంటా బయట చులకనైపోతున్న జిల్లా మంత్రి సుజయకృష్ణ రంగారావుకు ఇది కొత్త చిక్కులు తెస్తోంది. కొత్తవలస మండలంలోని అప్పన్నదొరపాలెంపంచాయతీ తమ్మన్నమెరకల వద్ద గిరిజన యూనివర్శిటీ ప్రహరీ నిర్మాణానికి ఈ నెల 18న మంత్రి సుజయ కృష్ణ రంగారావు అధికారులు అంచనాలు తయారు చేశారు. అందులో 33,963 గుంతలకు రూ 34,40,33,000 నిధులను

- మిగతా 2వపేజీలో ▶





'రాజు'తున్న కుంపటి!

మొదటి పేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హడావుడిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీడీపీ ప్రజాప్రతినిధులు గాని, ప్రతిపక్షంలోని గిరిజన ప్రజాప్రతినిధులుగాని, గిరిజన సంఘాల నేతలు గాని హాజరు కాలేదు. నిజానికి వారెవరికీ సరైన సమాచారం కూడా ఇవ్వకుండా ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేశారు. దీనికి కారణమేంటా అన్నదే ఇప్పుడు జిల్లాలో చర్చ.

గంటా మెప్పుకోసం...

గిరిజన యూనివర్శిటీని జిల్లాకు తీసుకురావడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేశారు. గిరిజనులకు ఇవ్వాల్సిన పరిహారంలో ఇంకా వివాదాలు పరిష్కారం కాకుండానే, హామీలు నెరవేర్చకుండానే ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తుండటంతో ఆ రోజు కార్యక్రమాన్ని గిరిజనులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు. వారికి మంత్రి సుజయకృష్ణ రంగారావు సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది. వాస్తవానికి ఈ కార్యక్రమం అంత హడావుడిగా నిర్వహించడం వెనుక అసలు కారణం మంత్రి గంటా శ్రీనివాసరావు మెప్పు కోసమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. యూనివర్శిటీ పనుల కాంట్రాక్టును మంత్రి బంధువుకు అప్పగించడంతో ఎలాగైనా పనులు మొదలుపెట్టించాలనే ఉద్దేశంతోనే అప్పటికప్పుడు నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. మరునాడే అశోక్‌గజపతిరాజు జిల్లాకు వస్తున్నప్పటికీ ఆయనకోసం వేచి చూడకపోవడం అనుమానాలు బలపరుస్తున్నాయి. ఆయన జిల్లాలో ఉంటే ఆహ్వానించాల్సి వస్తుందనే ఈ హడావుడి ఏర్పాట్లని తెలుస్తోంది.

సుజయ్‌ది తొందరపాటేనా?

ఇవేవీ పట్టించుకోకుండా ఎమ్మెల్యే పిలుపునందుకుని వెళ్లిన మంత్రి సుజయకృష్ణ రంగారావు తీరా అక్కడికి వెళ్లిన తర్వాత ఇతర నాయకులెవరూ లేకపోవడం, గిరిజనులు ప్రతిఘటించడం చూసి ఇరకాటంలో పడ్డారు. ఎలాగో కార్యక్రమాన్ని పూర్తి చేసి బయటపడినప్పటికీ వర్గపోరులో ఆయనో పావుగా మారారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి దగ్గర్నుంచి అనేక విషయాల్లో అశోక్ గజపతిరాజు, గంటా శ్రీనివాసరావుల మధ్య విభేదాలు తార స్థాయికి చేరగా టీడీపీలోని కొందరు ఎమ్మెల్యేలు ఇరువురి పక్షాన చేరి వర్గాలుగా విడిపోయారు. తాజా సంఘటనతో మరోసారి వీరి మధ్య విభేదాలు పొడసూపాయి.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె సంపూర్ణం

- స్తంభించిన రూ.200 కోట్ల లావాదేవీలు
- మూతపడిన జాతీయ బ్యాంక్‌లు 156, గ్రామీణ వికాస బ్యాంక్‌లు 73



ఆర్టీసీ కాంప్లెక్ కూడలిలో మానవ హారంగా నిరసనలు

విజయగనగరం అర్బన్:

జిల్లాలో జాతీయ, గ్రామీణ బ్యాంక్ ఉద్యోగ, అధికారులు మంగళవారం నిర్వహించిన జాతీయ స్థాయి సమ్మె సంపూర్ణంగా విజయవంతమయింది. బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ, అధికారుల జాతీయ స్థాయి తొమ్మిది సంఘాల ఐక్యవేదిక ఇండియన్ బ్యాంకర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ(యూఎఫ్‌బీయు) పిలుపుతో జిల్లాలోని వివిధ జాతీయ, గ్రామీణ బ్యాంక్‌ల సిబ్బంది, అధికారులు స్పందించి సమ్మెలో పాల్గొన్నారు. జిల్లాలోని ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, ఆంధ్రబ్యాంక్, కెనరాబ్యాంక్ వంటి వివిధ జాతీయ బ్యాంక్‌లు 156, గ్రామీణ వికాస బ్యాంక్ శాఖలు 73 వరకు ఉన్నాయి. వీటిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు 1,800 మంది వరకు ఉన్నారు. వీరంతా విధులకు వెళ్లకుండా సమ్మెలో పాల్గొన్నారు. ఫలితంగా ఆయా బ్యాంకుల్లో సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాలలో రూ. 200 కోట్ల వరకు బ్యాంకు లావాదేవీలు స్తంభించాయి. అత్యధికంగా ఎస్‌బీఐ, గ్రామీణ వికాసబ్యాంకుల్లో వంద కోట్ల వరకు నిలిచిపోయాయి. ప్రధానంగా చెక్‌ల రూపంలో నగ దు మార్పిడి వంటి సేవలందకపోవడం వల్ల ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు.

భారీ ర్యాలీ, మానవహారం

సమ్మెలో పాల్గొన్న బ్యాంక్ ఉద్యోగులు పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టాంక్‌బండ్ రోడ్డులోని కార్పొరేషన్ బ్యాంక్ నుంచి కాంప్లెక్స్ మీదుగా మెసానిక్ టెంపుల్ ప్రాంతంలోని ఎస్‌బీఐ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. మధ్యలో కాంప్లెక్స్ కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.



పట్టణ వీధుల్లో బ్యాంక్ ఉద్యోగుల ర్యాలీ

బ్యాంకుల ప్రైవేటీకరణ మానుకోవాలి

బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా చేపడుతున్న సంస్కరణలు అమలు చేయొద్దని యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ పి.సతీష్ డిమాండ్ చేశారు. సమ్మె నేపథ్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్ ఎస్‌బీఐ కార్యాలయం ఎదుట మంగళవారం జరిగిన నిరసన సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బ్యాంకులు విలీనం చేయడంవల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని తెలిపారు. కార్పొరేట్ సంస్థల రుణ బకాయిలను రద్దు చేసి సుమారు రూ. 2.5 లక్షల కోట్ల భారాన్ని బ్యాంకులకు అప్పగించారని ఆరోపించారు. దాన్ని ఖాతాదారుల నుంచి సర్వీసు చార్జీల రూపంలో రికవరీ చేయడానికి చూడడం అన్యాయమన్నారు. బ్యాంకింగ్ రంగంలోనూ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలను అమలు చేయాని కోరారు. ఉద్యోగ భద్రత లేని అవుట్ సోర్సింగ్ విధానం వల్ల బ్యాంకింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.కృష్ణంరాజు, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యూఎఫ్‌బీయూ జిల్లా అధ్యక్షుడు మురళీ శ్రీనివాస్, కార్యదర్శి మధుసూదనరావు, సభ్యులు సూర్యలక్ష్మి, చక్రపాణి, సంతోష్, గుప్తా, శ్రీకాంత్, దొర, శాంతీశ్వరరావు, ఐఎస్ఎన్, నాగేశ్వరరావు, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల్లో నిధులు!

మొదటి పేజీ తరువాయి

అధికారులు మంజూరు చేశారు. అంతే జిల్లాలో గుంతల నిర్మాణ పనులు వేగవంతం చేసారు. ఇప్పటివరకు జిల్లాలో 20,055 గుంతలు నిర్మించగా వాటికి రూ. 17,81,83,000లు చెల్లించారు. జిల్లాలో అత్యధికంగా గుర్ల మండలంలోని 810 గుంతలను నిర్మించి సుమారు రూ. 76లక్షలు ఖర్చుచేశారు. వీటిలో ఎక్కువ శాతం అధికార పార్టీకి చెందిన నాయకులు, వారి అనుచరులే నిర్మించడం విశేషం.

కట్టిన కొద్దిరోజులకే శిథిలం

పది అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పు, మూడు అడుగుల ఎత్తు పరిమాణంగల ఈ గుంతల నిర్మాణానికి ఒక్కోదానికి రూ. 10,900లు కేటాయించారు. దొరికిందే అవకాశం ఇక అధికార పార్టీకి చెందిన నాయకులు, వారి అనుయాయులతో వాటిని నిర్మింపజేశారు. వీరికి ఉపాధిహామీ క్షేత్రసహాయకులు సహకరించారు. ఎలా నిర్మించేసినా... ఒక్కో గుంతకు రూ 9,100 చెల్లించారు.

నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్క, చెరువు గట్టుపైనా, పంటపొలాలకు దూరంగా... ఇలా ఇష్టానుసారం వాటిని నిర్మించారు. అవీ పోని నాణ్యతగా నిర్మించారా అంటే అదీ లేదు. పూర్తి నాసిరకంతో నిర్మించడంతో ఏడాది తిరగక ముందే కొన్ని చోట్ల బీటలు వారి శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా బిల్లులు మాత్రం చెల్లించేశారు.

అవగాహన కల్పించడంలో అలక్ష్యం

కోట్లాదిరూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ గుంతలు ఎందుకోసమో ఇప్పుడు అర్థం కావడం లేదు. వీటిని ఎలా వినియోగించాలి... ఎందుకు ఉపయోగపడుతుందో ఎవరికీ తెలియజేయలేదు. నిర్మాణ బాధ్యతలు ఉపాధిహామీ సిబ్బంది తీసుకున్నారు. అవగాహన బాధ్యతను మండల వ్యవసాయదికారులు, వెలుగు సిబ్బందికి అప్పగించినట్టు అధికారులు తెలుపుతున్నారు. కానీ రైతులకు వీటి గురించి తెలియజేయలేదు. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు అయోమయంలో వున్నారు. ఈ గుంతల్లో వేయాల్సిన పశువుల పేడ, చెత్త ఎప్పటి మాదిరిగానే ఆరుబయటనే రైతులు పోసుకుంటున్నారు.



లక్కవరపుకోట మండలం ఖాసాపేటలో నిర్మించిన సేంద్రియ ఎరువుల గుంత దుస్థితి

ఎందుకు నిర్మించారో తెలియదు



మా పశువుల పాక దగ్గర ఒక గుంత కట్టారు. అది ఎందుకు కట్టారో తెలీదు. అధికారులు వచ్చి హడావుడిగా నిర్మించేశారు. ఏ విధంగా ఉపయోగించాలో తెలియదు. ఈ గుంతలను ఇప్పటికే కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారులు పరిశీలించి వెళ్లారు.

– యాండ్రపు పైడిరాజు, రైతు, శ్రీరాంపురం, లక్కవరపుకోట మండలం

అధికారపార్టీనేతల ఇష్టారాజ్యం

ఈ గుంతల నిర్మాణాలు కేవలం అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకునేందుకే మంజూరు చేశారు. తూతూ మంత్రంగా నిర్మాణాలు జరిపేసి కోట్లాది రూపాయలు జేబుల్లో వేసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా నాసిరక నిర్మాణాలే.

– గుమ్మడి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, లక్కవరపుకోట

రికవరీ చేయాల్సిందే...



గ్రామాల్లో నిర్మించిన నాడెప్ పనులను ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి నాసిరకంగా ఉన్న చోట నిర్మించిన వారినుంచి రికవరీ చేయాలి. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత, పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. ప్రజాధనం వృథా అవుతోంది.

– దేగల అప్పలరాజు, సీఐటీయూ నాయకుడు, ఎస్.కోట డివిజన్

చేనేత వస్త్ర విక్రయ కేంద్రం ప్రారంభం

విజయనగరం గంటస్తంభం: చేనేత వస్త్రాలను ప్రోత్సహించే క్రమంలో కలెక్టరేట్‌లో బుధవారం చేనేత వస్త్రాలయం ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ప్రతి సోమవారం ఉద్యోగులంతా తప్పనిసరిగా ఖద్దరు ధరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ నేపథ్యంలో వస్త్రాలు అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గురజాడ గృహంలో సాహిత్య గోష్ఠి

విజయనగరం టౌన్:

సాహితీ ప్రవంతి గౌరవాధ్యక్షుడు చీకటి దివాకర్ ఆధ్వర్యంలో స్థానిక గురజాడ గృహంలో మంగళవారం సాహిత్యగోష్ఠి నిర్వహించారు. కవి, అనువాదకులు ముకుంద రామారావు గురజాడ గృహంలో తన 'వలస వేదం' కవితా సంకలనంలో నుంచి కొన్ని కవితలు చదివి వినిపించారు. ప్రముఖ రచయిత్రి చాగంటి తులసి మాట్లాడుతూ సాహిత్యంతో ఏర్పరచుకున్న బంధం ఎవరినైనా సంస్కరిస్తుందని పేర్కొన్నారు. ముకుంద రావు ప్రచురణలైన వలసపోయిన మంద హాసం, ఎవరున్నా లేకున్నా, మరో మజిలీకి ముందు, నాకు తెలియని నేనెవరో, నిశ్శబ్దం నీడల్లో, అదే గాలి వాటి గురించి వివరించారు. ముకుందరావు నోబెల్ ప్రైజు పొందిన రచనలను కూడా అనువదించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సాహితీ ప్రవంతి సభ్యులు పాల్గొన్నారు.

అనధికార మాంస విక్రయాలకు చెక్

విజయనగరం కంటోన్మెంట్:

జిల్లా కేంద్రంలో మాంస విక్రయాలను అపరిశుభ్ర వాతావరణంలోనూ అనధికారికంగానూ జరుగకుండా నిరోధించేందుకు బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసినట్టు గో సంరక్షణ సమాఖ్య పట్టణ అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు అన్నారు. మంగళవారం సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ అధి కారుల అవినీతి వల్ల ఎక్కడికక్కడే అపరి శుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు నిర్వహిస్తున్నారన్నారు. కాలువలు, రోడ్ల పక్కన జంతువులను వధిస్తూ మాంసం విక్రయిస్తున్నారని, వ్యర్థాలను వివిధ చెరువుల్లోనూ, ఖాళీ ప్రదేశాల్లోనూ పడేయడం వల్ల ప్రజలకు రోగాలు సంక్రమిస్తున్నాయన్నారు. వీటిని గుర్తించి నిరోధించేందుకు బూత్ లెవెల్ కమిటీలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాయన్నారు. కమిటీలు నిఘా వేస్తాయన్నారు. కార్యక్రమంలో సమాఖ్య కార్యవర్గం ఎన్.బాలకృష్ణ, ఎస్.పాపారావు, షేక్ షకీల్, సీహెచ్ బాలకృష్ణ, డి.విద్యాసాగర్, నారాయణ స్వామిజీ, ఎంఆర్.చంద్రశేఖర్, ఆర్.శ్రీనివాసరావు, బి.పైడితల్లి పాల్గొన్నారు.

గ్రోత్ ప్రశ్నార్థకం!



బీకేస్టీల్స్‌కు కేటాయించిన స్థలం

గ్రోత్ సెంటర్ ఏర్పాటుతో తమ బతుకులు మారతాయని తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు ఆశించారు. అయితే సెంటర్ ఏర్పాటైంది...కానీ ఆశించిన ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. దీని కోసం సేకరించిన వందలాది ఎకరాలు అలా నిరుపయోగంగా దర్శన మిస్తూ వెక్కిరిస్తుంది.

- స్థాపించని పరిశ్రమల చేతిలో సగం భూమి
- చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు

బొబ్బిలి రూరల్: పట్టణంలో ఏర్పాటు చేసిన గ్రోత్ సెంటర్ అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. పట్టణ, పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెంది ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని, ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం 1992లో బొబ్బిలిలో గ్రోత్‌సెంటర్‌ను ఏర్పాటు చేసింది. మెట్టవలస, పారాది, గున్నతోటవలస, బొబ్బిలి, పారాది ప్రాంతాలకు చెందిన రైతుల నుంచి 1149.91 ఎకరాల భూమిని సేకరించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసింది. గ్రోత్ సెంటర్‌లో 149.58ఎకరాల భూమిని రోడ్లు వేయడానికి కేటాయించింది. 123.75ఎకరాల భూమిని మొక్కలు పెంచడానికి, కొన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ఖాళీగా ఉంచారు. 876.58ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించారు. చిన్న, పెద్ద పరిశ్రమలు కలిపి దాదాపు 310పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రోత్ సెంటర్ ఏర్పాటు చేసి 25సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎక్కువగా చిన్న పరిశ్రమలే ఏర్పాటు చేశారు. 137వరకు చిన్న, పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేశారు. 83 పరిశ్రమలు వివిధ దశలలో ఉన్నాయి. 24 పరిశ్రమలు మూతపడ్డాయి. మరో 36పరిశ్రమలకు స్థలం కేటాయించడానికి సిద్ధంగా ఉంది. గ్రోత్‌సెంటర్లో బీకే స్టీల్స్‌కు 244ఎకరాలు, వైజాగ్ ప్రొఫైల్స్‌కు 80ఎకరాలు, మొయిలీ ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీకి 112ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పరిశ్రమలేవీ ఇంతవరకు ఇక్కడ పనులు ప్రారంభించనే లేదు. బీకేస్టీల్స్ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చి తిరిగి వెనక్కి వెళ్లిపోయింది. ఈ స్థలం ప్రస్తుతం వివాదంలో ఉంది. గ్రోత్ సెంటర్లో దాదాపు సగం భూమిని తీసుకున్న ఈ కంపెనీలు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా మిన్నకున్నాయి. పరిశ్రమలు ఏర్పాటు చేయని పారిశ్రామిక వేత్తలపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అధికారుల ప్రకటనలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. పారిశ్రామికవేత్తలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రోత్ సెంటర్ అభివృద్ధి నామమాత్రంగానే ఉంది.

అమలు కాని చట్టాలు...

పరిశ్రమల ఏర్పాటు ఇలా ఉంటే మరో వైపు ఏర్పాటు చేసిన పరిశ్రమలలో కార్మికులు తమకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. మరోవైపు పారిశ్రామిక వేత్తలు గ్రోత్‌సెంటర్‌లో పరిశ్రమలు ఏర్పాటుకు బొబ్బిలిలో కార్మిక సంఘాలు ఊరికే పోరాటాలు చేస్తుంటాయని, పరిశ్రమలను కార్మిక నాయకులు ఎదగనీయరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు చేపడుతున్నాం...



పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి. పెద్ద కంపెనీలు మూడు రాకపోవడం, వారికి కేటాయించిన భూమి వెనక్కి తీసుకోవడంలో కొంత సాంకేతిక సమస్య ఉంది. వాటిని తీసుకుని ప్లాట్లు వేసి పారిశ్రామిక వేత్తలకు అందిస్తాం. పెద్దవాటికి అనుబంధంగా ఏర్పాటు చేసిన చిన్న పరిశ్రమలు పెద్దవి రాకపోవడంతో మూత పడ్డాయి. అన్ని సమస్యలు గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. పరిష్కరిస్తాం.

–ఎంవీ కరుణాకర్,
మేనేజర్(ఏఎం), ఏపీఐఐసీ, బొబ్బిలి

చెరువులో పడి బాలుని మృతి


రామకృష్ణ మృతదేహం

జియ్యమ్మవలస(కురుపాం): మండలంలోని గంగమ్మపేట గ్రామానికి చెందిన ఆవాల రామకృష్ణ(14) చెరువులో పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు...ఆదివారం సాయంత్రం రామకృష్ణ బయటకు వెళ్లి తిరిగి రాలేదని మంగళవారం ఉదయం శవమై కనిపించాడని గ్రామస్తులు తెలిపారు. ఆవాల రామకృష్ణకు తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారని, వారి తాత దగ్గర ఉంటున్నాడని, ఫిట్స్ రోగంతో బాధపడుతుండే వాడని చెప్పారు. శనివారం దగ్గరలో ఉన్న గెడ్డలో ఫిట్స్‌తో పడిపోయాడని గ్రామస్తులు అప్పగించారని, ఆదివారం సా యంత్రం కూడా బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఎంత వెతికినా దొరకలేదని తెలిపారు. జోగులడుమ్మ వద్ద కొందరు వ్యక్తులు వాహ్యాళికి మంగళవారం ఉదయం వెళ్లగా చెరువులో శవమై కనిపించాడని, గం గమ్మపేట గ్రామానికి చెందిన వ్యక్తి అని వారికి తెలియజేయగా తప్పిపోయిన రామకృష్ణ అని నిర్ధారించారు. మృతునికి తాత తప్ప ఎవరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో దహన సంస్కారాలు చేశారు.

2268 కేజీల నల్ల బెల్లం ధ్వంసం

పార్వతీపురం టౌన్: పార్వతీపురం ఎక్సైజ్ పోలీసులు గతంలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ 2268 కిలోల నల్లబెల్లాన్ని మంగళవారం ధ్వంసం చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ ఏడాది మే నెల 17న శ్రీకాకుళం జిల్లా వీరఘట్టాం మండలం సందుబడి నుంచి ఒడిశా రాష్ట్రానికి నాటు తయారీకి ఉపయోగపడే నల్లబెల్లంను తరలిస్తుండగా తోటపల్లి జంక్షన్ వద్ద ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ బెల్లాన్ని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ పోలీసులు నాటు బెల్లాన్ని ధ్వంసం చేశారు. రాళ్లగెడ్డ సమీపంలోని పాడుబడిన చెరువులో పారబోశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్, శ్రీరంగం దొర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బాలింత మృతిపై విచారణ

సాక్షి ఎఫెక్ట్..


బాలింత భర్త, ఆశ వర్కర్, ఏఎన్‌ఎంలతో మాట్లాడుతున్న ఏజేసీ

కురుపాం: మండలంలోని గుమ్మిడిగూడ పంచాయతీ దండుసూర గిరిజన గ్రామానికి చెందిన తోయక అనసూయ (22) అనే గిరిజన బాలింత సకాలంలో వైద్య సేవలు అందక గత నెల 24న మృతి చెందిన ఘటనపై కురుపాం పీహెచ్‌సీలో మంగళవారం విచారణ జరిగింది. దీనిపై కలెక్టర్ వివేక్ యాదవ్ స్పందించి ఏజేసీ–2ను విచారణకు ఆదేశించడంతో విచారణ నిర్వహించారు. విచారణలో ఏజేసీ–2 నాగేశ్వరరావు, డీఎంహెచ్‌ఓ పద్మజ, డీసీహెచ్‌ఎస్ ఉషశ్రీ మృతి చెందిన తోయక అనసూయ హెల్త్ రికార్డును, ఎప్పుడెప్పుడు వైద్య తనిఖీలు చేయించుకున్న దానిపై వివరాలు సేకరించారు. హిమోగ్లోబిన్ శాతం ఏ మేరకు ఉందన్న దానిపై రికార్డులు పరిశీలించారు. మృతి చెందిన బాలింత భర్త తోయక కృష్ణతో మాట్లాడి వివరాలు సేకరించారు. చివరగా మొదలింగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి, రెండో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్, ఐసీడీఎస్ సిబ్బంది, 108 సిబ్బందితో కూడా మాట్లాడి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. విచారణలో పార్వతీపురం ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి నాగభూషణరావుతో పాటు కురుపాం సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎంలో చోరీ యత్నం



చోరీ జరిగిన ఏటీఎంను పరిశీలిస్తున్న క్లూస్ టీం సభ్యులు

దత్తిరాజేరు(గజపతినగరం): మండలంలోని పెదమానాపురం సంత వద్ద ఉన్న ఏటీఎంలో మంగళవారం తెల్లవారుజామున దొంగలు పడి చోరీ యత్నం చేసినట్లు పెదమానాపురం ఎస్‌ఐ నాయుడు తెలిపారు. వెంటనే విజయనగరం క్లూస్ టీంకు సమాచారం అందించడంతో వారు వచ్చి పరిశీలించి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది అప్పన్న సుధాకర్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ సరెండర్

విజయనగరం కంటోన్మెంట్: నెల్లిమర్ల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థిని ఎ.నీలిమ జ్వరంతో మృతి చెందడం పట్ల కలెక్టర్ వివేక్‌యాదవ్ తీవ్రంగా స్పందించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న జివి.రమాదేవిని ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ సంస్థకు సరెండర్ చేస్తూ ఆదేశాలిచ్చారని సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల జిల్లా కో–ఆర్డినేటర్ బి చంద్రావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పాఠశాలలో పార్ట్‌టైం హెల్త్ సూపర్ వైజర్, హౌస్ టీచర్‌గా పనిచేస్తున్న విష్ణుప్రియను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య


దేవి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి త్రినాధమ్మ, బంధువులు


వల్లంశెట్టి దేవి మృతదేహం

శృంగవరపుకోట రూరల్ : ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయతీ శివారు కాపుసోంపురం గ్రామానికి చెందిన వల్లంశెట్టి దేవి(20) అనే యువతి తనకు వివాహం కావడం లేదన్న నిరాశతో పురుగుల మందు తాగి సోమవారం రాత్రి మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి తల్లి త్రినాధమ్మ తెలిపిన వివరాలు...సోమవారం ఉదయం నుంచి తన కుమార్తె నిరాశగా ఉండేదని నిద్రకు ఉపక్రమించగా తాము పొలంలో పనులు చేసుకునేందుకు వెళ్లిపోయామని చెప్పారు. తరువాత ఎప్పుడు పురుగుల మందు తాగిందో తెలియదని, ఇంటి కొచ్చేసరికి మంచంపై దేవి స్పృహ తప్పి ఉందన్నారు. వెంటనే ఎస్.కోటలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి దేవిని తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగానే మృతి చెందిందని బోరుమంది. ఎస్‌ఐ ఎస్.కె.మారూఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఫైరింగ్ రేంజ్'తో పోలీసులకు మెరుగైన శిక్షణ


ట్రైనీ పోలీసులకు సూచనలిస్తున్న కలెక్టర్

- కలెక్టర్ వివేక్‌యాదవ్

నెల్లిమర్ల: ఫైరింగ్ రేంజ్ శిక్షణా కేంద్రం ఏర్పాటుతో పోలీసులకు మరింత మెరుగైన శిక్షణ అందుతుందని కలెక్టర్ వివేక్ యాదవ్ అన్నారు. నెల్లిమర్లలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రానికి సమీపంలో నూతనంగా నిర్మించదలచిన ఫైరింగ్ రేంజ్ శిక్షణా కేంద్రానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 15 ఎకరాల్లో నిర్మిస్తున్న ఫైరింగ్ శిక్షణా కేంద్రం ఉత్తరాంధ్రలోనే పెద్దదవుతుందని చెప్పారు. విశాలమైన ప్రాంగణంలో శిక్షణ తీసుకుని పోలీసులు సమాజ రక్షణకి సిద్ధం కావాలని సూచించారు. నేర రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా శిక్షణ అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ ఏటా శిక్షణకి విచ్చేసే పోలీసులకు శారీరక శిక్షణతో పాటు మానసికంగానూ సుశిక్షితులుగా తయారు చేస్తామని చెప్పారు. వాకింగ్ ట్రాక్‌తో పాటు శిక్షణకి అవసరమయ్యే సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు ఎస్పీ, పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజ శిఖామణి తదితరులు ఫైరింగ్ చేశారు. పీటీసీ సీఐ శ్రీహరిరాజు పాల్గొన్నారు.


ఫైరింగ్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

కలెక్టర్ వివేక్ యాదవ్	9490194666
కలెక్టర్ క్యాంపు కార్యాలయం	08922-276177
జేసీ శ్రీకేశ్ బి లట్కర్	9491012011
ఆర్డీఓ ఎస్ శ్రీనివాసమూర్తి, విజయనగరం	9491012021
ఆర్డీఓ సుదర్శన దొర, పార్వతీపురం	9491012022
వ్యవసాయశాఖ జెడీ జేవిఎస్ఎస్ఎన్ లీలావతి	9505518020
మార్కెటింగ్ ఏడీ శ్రీనివాసరావు	9501172818
బీసీ సంక్షేమాధికారి, ఖుష్బూ కొఠారి	9887011110
డీఈఓ అరుణకుమారి	9849909102
ఆర్వీఎం పీఓ లక్ష్మణరావు:	9666663454
ఆర్టీసీ పీఓ ఎం సన్యాశి రావు:	9959225617
లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ గురవయ్య:	9573959061
ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.రాజు	9849905957
బీసీ కార్పోరేషన్ ఈడీ ఆర్వి నాగరాణి:	9849906005
డీసీసీబీ సీఈఓ కే జనార్ధన	9989773059
సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్, ఆర్.ఎస్.రామచంద్రరావు	7702003551
జిల్లా పౌరసరఫరాల అధికారి జె.శాంతి కుమారి	8008301530
మీసేవ జిల్లా మేనేజర్ పి శ్రావణ్‌కుమార్	9985155143
జిల్లా ఆహార భద్రతా అధికారి బీవీఎస్ఆర్కే ప్రసాద్	9440275889
ఐసీడీఎస్ పీడీ,ఏఈ రాబర్ట్స్	9440814584
కెఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ శ్రీలత	8008104626
టూరిజం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌డి అనిత:	9000782783
పశు సంవర్ధక శాఖ జేడీవై. సింహాచలం	9989932802
ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ ధర్మారావు	7989272514

వైద్యాధికారుల ఫోన్ నంబర్లు

సి.పద్మజ, డీఎంహెచ్ఓ	9948051199
జె. రవికుమార్ డీటీసీఓ	9848104060
జె. రవికుమార్, డీఎల్ఓ	9848104060
ఎం.కిషోర్‌కుమార్ , డీఐఓ	9849412258
ఉషశ్రీ, డీసీహెచ్ఎస్ :	8008553380
కె.సీతారామరాజు, కేంద్రాస్పత్రి సూపరింటెండెంట్	8008553390
బి.సుబ్రమణ్యం, ఆర్‌బీఎస్‌కె కో ఆర్డినేటర్	8790995121
బి.వి.రవిచంద్ర, ఘోషాస్పత్రి సూపరింటెండెంట్	8008553404
కె. సాయిరాం, ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్	8333814021
గౌరీ శంకర్ , కేంద్రాసుపత్రి ఆర్ఎంఓ :	8008553384
మల్లి కార్జున రావు ఘోషాస్పత్రి ఆర్ఎంఓ	9440126390
బి.సత్యశ్రీనివాస్,రక్తనిధి కేంద్రం వైద్యులు	9440070099
ఎం. త్రినాథ్,రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి	9177286188

అంబులెన్సులు ...

కేంద్రాస్పత్రి అంబులెన్సు	08922- 272124
ఘోషాస్పత్రి అంబులెన్సు	8008553401

పోలీసు అధికారుల సమాచారం

జిల్లా ఎస్పీ ఎస్వీకే రంగారావు	9440795900
జిల్లా అదనపు ఎస్పీ ఎ.వి.రమణ	9440904749
జిల్లా అదనపు ఎస్పీ(ఓఎస్‌డీ) సీహెచ్‌వి ఏ నాయుడు	9440795902
విజయనగరం డీఎస్పీ ఏవి రమణ	9440795904
బొబ్బిలి డీఎస్పీ జి సౌమ్య లత	9440795905
పార్వతీపురం ఏఎస్పీ సిద్ధార్ధ కౌశిక్	9440795906
ఎస్టీఎస్సీ సెల్ డీఎస్పీ టి.త్రినాథ్	9490617690
ట్రాఫిక్ డీఎస్పీ ఎల్ రాజేశ్వరరావు	9440795919
మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ కే కుమార స్వామి	9440795934
సీసీఎస్ డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి	9440795920
విజయనగరం సబ్ డివిజన్ వన్‌టౌన్ సిఐ జి.రఘు శ్రీనివాస్	9985851219
టూటౌన్ ఇ.నరసింహమూర్తి	9440795923
రూరల్ సిఐ డి.లక్ష్మణరావు	9440795937
భోగాపురం సిఐ ఇ.నరసింహారావు	9440795925
కొత్తవలస సిఐ బి.లలిత	7396053010
ఎస్‌కోట సిఐ బి.రమణమూర్తి	9440795933
చీపురుపల్లి సిఐ సిహెచ్. శ్యామలరావు	9440795913
గజపతినగరం సిఐ ఎవి.లీలారావు	9440795929
సాలూరు సిఐ జి.రామకృష్ణ	9440904753
పార్వతీపురం సిఐ రాంబాబు	9440795943
బొబ్బిలి టౌన్ సిఐ వై.రవి	9440795956
బొబ్బిలి రూరల్ సిఐ ఎస్. గోవిందరావు	9440795950
ఎల్విన్‌పేట సిఐ డి.రాము	9440904754
సిసిఎస్ సిఐ ఎమ్.వీరకుమార్	7396818181
ఎస్‌బి సిఐ బివిజె.రాజు	9440795918
ఎస్‌బి సిఐ 1 వైవి.శేషు	8886940743
సిసిఎస్ సిఐ 2 సిఎమ్ఎస్.ప్రకాష్	9440858312
కంట్రోల్ రూమ్ సిఐ సుభద్రమ్మ	9440904724
డిటిసి సిఐ ఆర్.సత్యనారాయణరెడ్డి	9490601364
కొరియా సిఐ వాసుదేవ్	8374651702
డిసిఆర్‌బి సిఐ పి.పైడయ్య	9440904746

రామతీర్థం సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

– నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
33.1 °	26.0 °

నేడు : ఓ మోస్తరు వానపడవచ్చు. ఆకాశం మేఘా వృతమై ఉదయంవేడిగా, మధ్యాహ్నం అనుకూలంగా ఉండవచ్చు. గరిష్టం 31డి. కనిష్టం: 27డి.

రేపు : ఓ మాదిరి వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం వేడిగా, మధ్యాహ్నం ఒత్తిడిగా ఉండవ చ్చు. గరిష్టం 30 డి. కనిష్టం: 26డి.

శుక్రవారం: ఓ మాదిరి వాన పడవచ్చు. ఆకాశం మేఘా వృతమై ఉదయం వేడిగా, మధ్యాహ్నం ఒత్తిడిగా ఉండవచ్చు. గరిష్టం: 30డి. కనిష్టం:26డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 92	రూ. 154	రూ. 164

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	362–00
విజయనగరం	366–00
శ్రీకాకుళం	366–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	29,920
బంగారం (22సి. 10గ్రా)	27,530
వెండి కిలో	39,500

మీకోసం....

రామనారాయణంలో వినాయక నవరాత్రులు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఎన్‌సీఎస్ ఛారిటబుల్ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు ఆధ్యాత్మిక కేంద్రంలో గణేశునికి విశిష్ట పూజలు నిర్వహించడమే గాకుండా సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నెల 25న సీహెచ్.లక్ష్మి భావనచే సంకీర్తనావళి, 26న తెన్నేటి స్వప్నహైందవిచే భక్తిసుధ, 27న ఎ.లక్ష్మీశైలజచే సంకీర్తనామృతం, 28న కళ్లేపల్లి హారిక, స్నిగ్ధలచే అన్నమయ్య సంగీతార్చన, 29న ఆర్.సంగీతకుమార్ బృం దంచే భక్తి గీతాంజలి, 30న మెహర్‌లత బృం దంచే సర్వసుధ, 31న బొడ్డు జ్యోత్స్నచే రాగలహరి, 1న అమృతవర్షిణి బృందం నృత్య ప్రదర్శన , 2న శ్రీసాయిలలిత నృత్య కళాశాల నృత్య ప్రదర్శన ఉంటాయని తెలిపారు. 27, 28 తేదీల్లో రాత్రి ఏడు గంటలకు ఇవటూరి నారాయణశర్మచే వినాయక వైభవంపై ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి.
రూ.50 గదులు	–	15 ఖాళీ ఉన్నాయి.
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి.
వసంతోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి.
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి.

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	ఎలక్షన్ డే
ఉ.09.30	ఎలక్షన్ డే
ఉ.10.00	ఎలక్షన్ డే
ఉ.10.30	ఎలక్షన్ డే
మ.02.30	ఎలక్షన్ డే
సా.04.30	ఎలక్షన్ డే
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖలా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

బీపీఎస్ దరఖాస్తులకు రెండేళ్లు

- ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోని 160 దరఖాస్తులు
- 1,060 దరఖాస్తులకు గానూ క్రమబద్ధీకరించినవి 900
- నెలాఖరు వరకు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు



పట్టణంలోని గృహ సముదాయం

విజయనగరం మున్సిపాలిటీ:

దరఖాస్తుదారుల నిర్లక్ష్య వైఖరో, అధికారుల పర్యవేక్షణ లోపమో తెలియదు కానీ అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు ప్రారంభించిన బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) కింద వచ్చిన దరఖాస్తులకు మోక్షం లభించటం లేదు. 2015 మే నెల నుంచి విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి ముందుస్తు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు యజమానుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించిన సర్కారు, వాటిని పరిష్కరించటంలో ఏళ్లు గడుస్తున్న పట్టించుకోవడం మానేసింది. భవనాలు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుతో పాటు రూ.10 వేలు చెల్లించిన యజమానులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అధికారులు పేర్కొంటుండగా, ఖచ్చితమైన సమాచారం అధికారుల నుంచి అందడం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు సైతం పని ఒత్తిడి పేరుతో కాలయాపన చేస్తున్నారు. దీంతో ఈ ప్రక్రియ ద్వారా మున్సిపల్ ఖజానాకు రూ.కోట్లలో ఆదాయం సమకూరే అవకాశం ఉన్నా ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గడువు పెంచాం..

బీపీఎస్ దరఖాస్తుల పరిష్కారానికి నెలాఖరు వరకు గడువు పెంచాం. ఆన్‌లైన్ పద్ధతిలో ఈ ప్రక్రియ నిర్వహిస్తుండడంతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా భవన యజమానులు సంబంధిత పత్రాలను కంప్యూటరీకరణ చేయాలి. అన్నీ పత్రాలు సమర్పించిన వారికే క్రమబద్ధీకరణ చేస్తామని, ఈ మేరకు యజమానులకు ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం అందిస్తున్నాం.

– హరిదాసు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి

1,060 దరఖాస్తులకు పెండింగ్‌లో ఉన్నవి 160...

విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో బీపీఎస్ స్కీం కింద 1,060 దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు రుసుం ద్వారా కోటికి పైగా ఆదాయం లభించింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను 2015 మేలో ప్రారంభించారు. 2016 మార్చి వరకు కొనసాగించారు. అనంతరం స్వీకరించిన దరఖాస్తులను మూడు నెలల్లో పరిష్కరించాలని స్వయానా టౌన్ ప్లానింగ్ ఆర్‌జేడీ ఆదేశించారు. ప్రభుత్వం ఈ విడత నుంచి నూతనంగా అమలు చేస్తున్న ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ, లైసెన్స్‌డ్ సర్వేయర్లతో పరిశీలన అంశాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పరిష్కారానికి నోచుకోలేదు. మొత్తం దరఖాస్తుల నుంచి ఒకదాన్ని తిరస్కరించారు. 900 దరఖాస్తులను పరిష్కరించి క్రమబద్ధీకరణ పత్రాలు అందించినట్లు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం లెక్కలు వెల్లడిస్తుంది. వాటి ద్వారా రూ.8 కోట్ల ఆదాయం లభించింది. మరో 160 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉంది. తొలిసారిగా అమలు చేస్తున్న ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందకపోవడం పరిష్కార చర్యల్లో జాప్యం నెలకొంటుంది. ఈ విషయంపై స్పందించి పరిష్కార చర్యలు వేగవంతం చేయాల్సిన ప్రభుత్వం ప్రతీ నెల గడువు పెంచుకుంటూ పోవడం మినహా ఆ దిశగా యోచించటం లేదన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి.

హోంగార్డు కుటుంబానికి బాసట



హోంగార్డు కుటుంబీకులకు చెక్‌ను అందిస్తున్న ఎస్పీ జి.పాలరాజు

విజయనగరం టౌన్: జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి బీమా కంపెనీ మంజూరు చేసిన రూ.5 లక్షల చెక్‌ను ఎస్పీ జి.పాలరాజు తన కార్యాలయంలో మంగళవారం అందించారు. ఇందుకూరి ఆనంద కుమార్ రాజు హోంగార్డుగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా అయినాడ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఏటా సేవా కార్యక్రమాలు చేస్తాం



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న నాయుడు

విజయనగరం ఫోర్ట్: ఏటా మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు కెహెచ్‌వి. నాయుడు తెలిపారు. మంగళవారం చిరంజీవి జన్మదినం సందర్భంగా పూల్‌బాగ్ కాలనీలో ఉన్న పివిజి.నగర్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం 100 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి అభిమానులుగా ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ పలువురు పాల్గొన్నారు.

సేవతోనే ముక్తి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మనాభం

విజయనగరం ఫోర్ట్ : ఇతరులకు సేవ చేస్తేనే దేవుడు ముక్తి ప్రసాదిస్తాడని అలియన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్షుడు పివి.పద్మనాభం తెలిపారు. స్థానిక ఉడా కాలనీలోని జగదాంబ వృద్ధాశ్రమంలో అలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. పద్మనాభం నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు బట్టలు, సరుకులు పంపిణీ చేశారు. తర్వాత మాట్లాడుతూ వృద్ధాశ్రమం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.శాంతమ్మ, తిరుపతిరాజు, ప్రసాద్, ప్రకాష్‌రావు, భవానీ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవడం అవసరం

విజయనగరం ఫోర్ట్: హెచ్‌ఐవీ బాధిత పిల్లలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గోల్డెన్ హెరిటేజ్ సంస్థ సభ్యురాలు సూర్యలక్ష్మి తెలిపారు. స్థానిక విజయా నెట్ వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ సంస్థ కార్యాలయంలో మంగళవారం హెచ్‌ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించారు. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మందులు క్రమం తప్పకుండా వాడాలన్నారు. అప్పుడే జీవిత కాలం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్.అచ్చిరెడ్డి, కె.ఆర్.కె.రాజు, విజయా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న వారితో టీటీడీ మేనేజర్ హైమావతి తదితరులు

విజయనగరం టౌన్: ఇటీవల నిర్వహించిన సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న విద్యార్థులకు మంగళవారం స్థానిక టీటీడీ కార్యాలయ ఆవరణలో బహుమతులు అందించారు. టీడీడీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ మేనజన్ హైమావతి తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.1500, రూ.1250, రూ.1000 అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రవేశిక, పరిచయ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో టీటీడీ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ జె.శ్యామ్ సుందర్, ధర్మ ప్రచార మండలి ఉపాధ్యక్షుడు బిజిఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ నుంచి పుట్టినవే జానపదాలు



గంద్రేటి శ్రీనివాసరావును సత్కరిస్తున్న సమితి సభ్యులు

విజయనగరం మున్సిపాలిటీ:

శ్రమ నుంచి నాటి ప్రజలు సేద తీరేటపుడు పుట్టినవే జానపదాలు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఆర్.కృష్ణాజీ తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పల్లె జనాలు పాడుకునే పాటలు, ఆటలు, నృత్యాలు, సామెతలు కలిసి జానపదాలుగా ఏర్పడ్డాయన్నారు. ప్రకృతిలో విహరిస్తూ పాటలు అల్లిన కష్టజీవుల కళలు, ప్రజా జీవితంలో మమేకమై జానపద కళలుగా రూపుదిద్దుకున్నాయని వాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రముఖ జానపద కళాకారుడు గంద్రేటి శ్రీనివాసరావు (డప్పు శ్రీను)ను తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు గురుప్రసాద్, ప్రముఖ న్యాయవాది నాలుగెస్సల రాజు, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షురాలు కె.విమలారాణి, ఎం.సుభద్రాదేవి, పాఠశాల హెచ్ఎం పూడి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అవసరం మేరకే యాంటీబయాటిక్స్ వాడాలి

విజయనగరం ఫోర్ట్:

అవసరం మేరకు మాత్రమే చిన్న పిల్లలకు యాంటి బయాటిక్స్ వాడాలని గ్లోబుల్ ఆస్పత్రి వైద్యుడు ఆశోక్‌బాబు తెలిపారు. స్థానిక హ్యాపీ రెస్టారెంట్‌లో గ్రామీణ వైద్యులకు మంగళవారం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే విరేచనాలు తగ్గడానికి యాంటీ బయాటిక్స్ వాడకూడదని సూచించారు. జ్వరం, జిగట విరేచనాలు ఉంటే యాంటీ బయాటిక్స్ వాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు జోషి, చిరంజీవి, గోపి పాల్గొన్నారు.



శ్రద్ధాంజలి
మా ఉన్నతికి బాటలువేసిన మీ మరణానికి చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య : మంగమ్మ
కుమారుడు - కోడలు
వెంకటరావు - నాగమణి
కుమార్తెలు - అల్లుళ్ళు
గంగాబాయి - బాలరాజు
అరుణ - శ్రీనివాసరావు
మరియు మనుమలు / మనుమరాండ్రు
కీ॥శే॥ యర్ర శ్రీరాములు
Rtd. A.R.S.I.
జననం : 01-06-1940 మరణం : 13-08-2017
పెద్దకర్మ : తే. 23-08-2017 దిన (బుధవారం) ఉడాకాలనీలో మా స్వగృహమునందు జరుగును

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9951602843

సాక్షి క్లాసిఫైడ్స్



Education

HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్/ఫెయిల్! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, Vizag. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

Real Estate

PLOTS FOR SALE



■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 45498 [V- 596931]

Services

BUSINESS OFFER

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. మీరుపెంచే పుట్టగొడుగులు మేము కొంటాము. ప్రభు మష్రుమ్స్ ప్రొడక్ట్స్ 9392371493 [G-597271]

GOLD LOANS



■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]



Wanted

■ జాబ్ మేళా: గుర్తింపు పొందినYMMC కం.లో శ్రీకాకుళం,విజయనగరంలో జాబ్‌చేయుటకు స్త్రీ/పు కావలెను.అ:10th -డిగ్రీP/F జీ:శిక్షణలో 5500 +రూంఫ్రీ తర్వాత15,000+బైక్. 9000700524. [T-863164]

■ 7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 90636 41171. [R-840341]

■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ మహబూబ్‌నగర్ జిల్లాలో క్వారీ వద్ద రాళ్ళు కొట్టే పనికి మగవారు 40 మంది & రాళ్ళ తట్టలు మోయుటకు స్త్రీలు 20 మంది కావలెను. మేస్త్రీలు, పనికి మనుషులను పంపించేవారు సంప్రదించగలరు. వైజాగ్. 81216 15914 [V- 596935]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

బెండ.. రైతుకు అండ...

- లాభాలు పండించే బెండ సాగు
- స్వల్ప సస్యరక్షణతో అధిక దిగుబడులు
- విస్తృతంగా పండిస్తున్న జిల్లా రైతులు


సాగులో ఉన్న బెండతోట

విజయనగరం ఫోర్ట్: శాకాహారులు విపరీతంగా ఇష్టపడే బెండ సాగు రైతుకు లాభాలు పండిస్తోంది. పెరుగుతున్న వినియోగం రైతులకు ప్రోత్సాహకరంగా ఉంది. అందుకే ఎక్కువమంది దీనిని సాగు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెండ సాగు విధానం, సస్యరక్షణ చర్యల గురించి ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లక్ష్మణ్ తెలిపారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

నేలలు: సారవంతమైన నీరు ఇంకెడి నేలలు, మురుగునీరు పోయే సౌకర్యం తేలికపాటి నల్లరేగడి నేలలు అనుకూలం.

విత్తన మోతాదు: ఎకరాకు వర్షాకాలపు పంటకు 4-నుంచి 6 కిలోలు, వేసవి పంటకు 7 నుంచి 8 కిలోలు, సంకరజాతి రకాలకు 2నుంచి రెండున్నర కిలోల విత్తనం కావాలి.

రకాలు:

- పర్భని క్రాంతి రకం కొమ్మలు వేయకుండా బలంగా పెరిగే మొక్క. ఆకులు ముదురాకుపచ్చ రంగులో ఉంటాయి. ఎకరాకు నాలుగునుంచి నాలుగున్నర టన్నుల దిగుబడి వస్తుంది.
- ఆర్కఅనామిక రకం విత్తిన 55రోజుల్లో కాపు కొస్తుంది. శంఖు రోగాన్ని కొంతవరకు తట్టుకోగలదు. కాయలు ముదురాకుపచ్చగా ఉండి మధ్యస్థంగా ఉంటాయి.
- అర్కఅభయ రకం ఆర్క అనామిక రకాన్ని పోలి ఉండి, శంఖు రోగాన్ని బాగా తట్టుకుంటుంది.

విత్తే పద్ధతి: నేలను నాలుగు, ఐదుసార్లు దున్నాలి. వర్షకాలపు పంటను 60సెంమీ ఎడంతో బోదెల మీద 30సెంమీ దూరంలో విత్తుకోవాలి. వేసవి కాలపు పంటను, నేలను మళ్లుగా చేసి వరుసల మధ్య 45 సెంమీ, మొక్కల మధ్య 15-20 సెంమీ దూరం ఉండేలా విత్తుకోవాలి. విత్తిన వెంటనే నీరు పెట్టి ఆ తర్వాత నాలుగు నుంచి ఐదు రోజులకు రెండవ తడి నీరు ఇవ్వాలి. పాదుకు ఒక మొక్క ఉంచి మిగిలినవి తీసివేయాలి.

విత్తన శుద్ధి: కిలో విత్తనానికి 5 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్‌తో తర్వాత 4గ్రాముల ట్రైకో డెర్మా విరిడితో కలిపి విత్తనశుద్ధి చేయాలి.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 6నుంచి 8 టన్నుల పశువుల ఎరువును వేసి బాగా కలియదున్నాలి. 24 కిలోల భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను కూడ ఆఖరి దుక్కిలో వేయాలి. 48 కిలోలనిచ్చే నత్రజని ఎరువును 3 సమ భాగాలు చేసి 1/3వంతు ఆఖరి దుక్కిలో, మిగిలిన 2/3 వంతును 2 భాగాలుగా విత్తిన 30వ, 35వ రోజున వేయాలి. సంకరజాతి ఎరువులు మోతాదు సుమారు 50శాతం పెంచివేయాలి.

సస్యరక్షణ:

మొవ్వు, కాయతొలుచుపురుగు: ఈ పురుగు నాటిన 30 రోజుల నుంచి కోతదశ వరకు ఆశిస్తుంది. మొక్క పెరుగుదల దశలో మొవ్వును, పూత, కాయదశలో కాయలను తొలిచి నష్టం కల్గిస్తుంది. దీని నివారణకు పురుగు ఆశించిన కొమ్మలను, పురుగు ఆశించిన ప్రాంతం నుంచి ఒక అంగుళం కిందికి తుంచాలి. లీటరు నీటికి కార్బరిల్ 3గ్రాముల లేదా క్వినాల్‌ఫాస్ 2మిలీ మందును కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు కాయలను కోసిన తర్వాత పిచికారి చేయాలి.

పల్లాకు తెగులు: తెగులు సోకిన ఆకుల ఈనెలు పసుపురంగుకు మారి, కాయలు గిడసబారి, తెల్లగా మారిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2మిలీ డైమిథోయేట్ మందును పిచికారి చేయాలి.

తెల్లదోమ: పంటపూతకు ముందు చిన్న, పెద్ద, పురుగులు ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చివేయడం వల్ల ఆకులు పసుపు రంగులో మారిపోతాయి. ఇవి శంఖు రోగాన్ని వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు డైమిథోయేట్ 2మిలీ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో

చెరకు, మొక్కజొన్న సాగు

- ఆత్మ పీడీ ఆశాదేవి


కుసుమూరులో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆత్మ పీడీ ఆశాదేవి

తెర్లాం రూరల్: బోరుబావులు ఉన్న పల్లం, మెట్టు భూముల్లో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిపై చెరకు, మొక్కజొన్న పంటలు సాగుచేయడం రైతులకు ఎంతో మేలని ఆత్మ పీడీ పి.ఆశాదేవి అన్నారు. మండలంలోని కుసుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు క్షేత్ర పాఠశాల శిక్షణా తరగతులను వ్యవసాయ శాఖ బొబ్బిలి ఏడీ భానులత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆత్మ పీడీ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటలపై పూర్తి స్థాయిలో వారికి శిక్షణ ఇచ్చేందుకు రైతు క్షేత్ర పాఠశాలలను ఏర్పాటు చేశామని రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ పాఠశాలకు ఎంపిక చేసిన గ్రామంలో 25మంది రైతులకు తక్కువ గాకుండా వివిధ పంటల సాగు, సస్యరక్షణ చర్యలు వంటి వారికి క్షేత్ర స్థాయిలో నేర్పిస్తామని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో చెరకు పంటను రైతులు సాగుచేస్తే ఎకరాలకు 40నుంచి 45టన్నుల చెరకు దిగుబడి వస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిపై చెరకు పంట తీసేసిన తరువాత మొక్కజొన్న పంటను కూడా మెట్టు భూముల్లో సాగు చేసుకొనే అవకాశం ఉందని, మంచి దిగుబడి వస్తుందనీ వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడి, నీటి ఆదాతో పాటు, పంటకు అయ్యే ఖర్చు బాగా తగ్గుతుందన్నారు. జిల్లాలోని పాచిపెంట మండలంలో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిపై చెరకు, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. అక్కడి రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించేందుకు బొబ్బిలి డివిజన్‌లోని రైతు క్షేత్ర పాఠశాల రైతులను తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆత్మ పీడీ ఆశాదేవి అన్నారు. ఆమెతో పాటు వ్యవసాయ శాఖ బొబ్బిలి ఏడీ భానులత, మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు, ఆత్మ బీటీఎం జయలక్ష్మి, ఏటీఎం దివ్య, ఏఈవోలు తమ్మినాయుడు, ఎంపీఈవోలు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్‌పై కోర్టు తీర్పు హర్షణీయం

విజయనగరం అర్బన్: ముస్లిం మతాచారంలోని 'ట్రిపుల్ తలాక్' అంశంపై సుప్రీంకోర్డు ఇచ్చిన తీర్పు ముస్లిం మహిళలకు ఓదార్పునిస్తుందని బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎం.ఎస్.ఎస్.బాషా అన్నారు. మంగళవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా సుప్రీం కోర్డు ఇచ్చిన తీర్పును స్వాగిస్తున్నామని చెప్పారు. ముస్లిం మహిళల పక్షాన కేంద్రప్రభుత్వం చేస్తున్న పోరాటానికి లభించిన విజయంగా భావిస్తున్నామని తెలిపారు.

మూడుసార్లు తలాక్ చెప్పి భార్యలకు విడాకులిస్తున్న ఆచారం వల్ల ముస్లిం మహిళలు అనాథలవుతున్నారని కోర్టు గుర్తించడం, దానిని తొలగించేలా చట్టం చేయాలని కేంద్రప్రభుత్వాని ఆదేశించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, లక్ష్మీనరసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న లీలావతి

ప్రకృతి వ్యవసాయంపై మరింత చైతన్యం

- అధికారులకు వ్యవసాయశాఖ జేడీ లీలావతి సూచన

విజయనగరం ఫోర్ట్: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను మరింత చైతన్య పరచాలని వ్యవసాయశాఖ జేడీ లీలావతి సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక యూత్ హాస్టల్లో ప్రకృతి వ్యవసాయంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ వివిధ పంటలకు ఆశించు తెగుళ్లకు జీవామృతం, ఘనజీవామృతం, పచ్చిమిర్చి వెల్లుల్లి ద్రావణం, వంటి వాటిని వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏడీ బాషా, ఏఓ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఇంతేనా..!



జిల్లా ఎక్సైజ్ శాఖ డీసీ కార్యాలయం

ఆన్‌లైన్ బిల్లింగ్ విధానంతో మద్యం వ్యాపారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్న ఎక్సైజ్ శాఖకు వ్యాపారుల ఒత్తిడితో పాటు అధికారుల్లో చిత్త శుద్ధి లోపించడంతో మూడేళ్లుగా సక్రమంగా అమలు కావట్లేదు. నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చినందున ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా ఆన్‌లైన్ బిల్లింగ్ విధానం పూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా అధికారులు చూస్తే మందుబాబుల జేబులకు చిల్లు తగ్గుతుంది. మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తీసుకువచ్చేందుకు 2015లో ఎక్సైజ్ శాఖ ఆన్‌లైన్ బిల్లింగ్‌కు శ్రీకారం చుట్టింది. ఈ విధానంతో నకిలీ మద్యం అరికట్టడం, ఎంఆర్‌పీకే మద్యం అమ్మకాలు లక్ష్యమని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. మూడేళ్లు గడిచినా ఇప్పటికీ ఈ విధానం జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం విశేషం.

- **నూతన మద్యం విధానంలో ఆన్‌లైన్ బిల్లింగ్ అమలయ్యేనా?**
- **మూడేళ్లుగా అరకొరగానే అమలవుతున్న ప్రక్రియ**

విజయనగరం రూరల్: జిల్లాలో 210 మద్యం దుకాణాలు, 28 బార్లు ఉన్నాయి. ఇప్పటికీ 50 శాతం దుకాణాలు, బార్లలో ఆన్‌లైన్ బిల్లింగ్ విధానం అమలు కావడం లేదు. ఏడాది కిందట నకిలీ లేబుళ్లతో జిల్లాలో ఒడిశా మద్యం ఏరులై పారిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నూతన మద్యం విధానం అమల్లోకి రాక ముందు జిల్లాలో ఎంఆర్‌పీ ఉల్లంఘనలు యథేచ్ఛగానే సాగిపోయాయి. మరోసారి జిల్లాలో నకిలీ మద్యం సరఫరా కాకుండా ఉండాలంటే హోలో గ్రామ్ విధానం పక్కాగా అమలు చేయాలి. ఈ విధానంతో బెల్టు దుకాణాలకు సరఫరా అవుతున్న మద్యం ఎక్కడి నుంచి సరఫరా అవుతుందో తెలుస్తుంది.

అడ్డుకున్న వ్యాపారులు

మూడేళ్ల కిందట ఆన్‌లైన్ బిల్లింగ్ విధానాన్ని మద్యం అడ్డుకోవడంతో పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఆన్‌లైన్ బిల్లింగ్ విధానాన్ని నిర్వహించడానికి కార్వే సంస్థ ఒప్పందం చేసుకుంది. వ్యాపారులు కంప్యూటర్లు, ఇతర పరికరాలు కొనుగోలు చేసినా ఇప్పటికీ వినియోగించడం లేదు. ఈ విధానం అమలైతే మద్యం వ్యాపారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. అయితే ఇప్పటికీ మద్యం వ్యాపారులు ఈ విధానాన్ని వ్యతిరేకించడం, అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో ఈ విధానానికి అడ్డుకట్ట పడుతూ వస్తుంది. మద్యం దుకాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు లైసెన్స్‌దారుల ఒత్తిడికి తలొగ్గి బిల్లులు అందిస్తున్నారా లేదా అని దుకాణదారులను ప్రశ్నించలేక పోతున్నారు. అప్పట్లో ఈ విధానం అమలుపై ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసినా కొద్ది రోజులకే కనుమరుగైంది. ఎక్సైజ్ కమిషనర్ లక్ష్మీనరసింహం ఈ ఏడాది ఎలాగైనా ఈ విధానాన్ని అమలు చేయాలని భావించడం ఈ నెల 25లోగా అన్ని మద్యం దుకాణాల్లో కంప్యూటర్లు అమర్చాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే వ్యాపారులు వారికి సహకరిస్తున్నా అధికార పార్టీ నేతలు దీనిని వ్యతిరేకిస్తుండటంతో ఎంతవరకు అమలవుతుందో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అప్పట్లో ప్రభుత్వ ఆదేశాలు భేఖాతరు

- గతేడాది నుంచి ప్రతీ మద్యం బాటిల్ అమ్మకానికి కొనుగోలుదారులకు బిల్లులు అందించాల్సిందేని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో మద్యం కొనుగోలుకు సంబంధించి బిల్లులు అందించలేదు.
- హోలోగ్రామ్ విధానంతో కొనుగోలుదారుడు కొనుగోలు చేసిన మద్యం సీసాపై ఉన్న టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఎస్‌ఎంఎస్ చేస్తే ఎక్కడ, ఎప్పుడు, ఏ గోదాం నుంచి వచ్చింది, ఏ దుకాణం నుంచి కొనుగోలు చేసింది పూర్తి వివరాలు ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ రూపంలో వస్తాయి.
- బిల్లులు అందించే పద్ధతితో మద్యం దుకాణాల్లో ఉన్న సరుకు నిల్వలు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఈ బిల్లు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఎక్సైజ్ కమిషనర్‌కు చేరుతుంటాయి.
- అలాగే బెల్టు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు పట్టుకున్న మద్యానికి సంబంధిత లైసెన్స్‌డ్ మద్యం దుకాణంపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.
- 2014లోనే బిల్లులు అందించే విధానం అమల్లోకి వచ్చిన ఇప్పటికీ జిల్లాలో 50 శాతం దుకాణాలు బిల్లులు అందించడం లేదు.

ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు



షాపులు తొలగించాలని ఆక్రమణదారులకు చెబుతున్న హైవే అథారిటీ అధికారి ప్రవీణ్‌కుమార్

పూసపాటిరేగ(నెల్లిమర్ల): జాతీయ రహదారిపై ఉన్న వ్యాపార దుకాణాలు, భవనాల యజమానులు తక్షణమే ఆక్రమణలు తొలగించాలని హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పూసపాటిరేగలో హైవేలో మార్కింగు ఇచ్చిన ప్రాప్తికి సంబంధిత షాపులు, భవనాల యజమానులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. మార్కింగ్ ఇచ్చిన ప్రాప్తికి తొలగింపు జరగాలని అన్నారు. రెండు రోజుల్లో ఆక్రమణలు తొలగించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. రహదారి మధ్య నుంచి 100 అడుగులు ఇరువైపులా తీసుకుంటామన్నారు. వంద అడుగులు ఇప్పటికే హైవే అథారిటీ సేకరించిందన్నారు. ఆ తరువాత గ్రేటర్ విశాఖ మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా హైవే విస్తరణకు అవసరమైన భూమిని సేకరిస్తారని చెప్పారు. ఇదిలా ఉండగా వినాయక చవితి ముందు వ్యాపారస్తుల షాపులు తొలగించడానికి హైవే అధికారులు ప్రయత్నించడంతో ఆందోళన చెందుతున్నారు. వారం రోజులైనా గడువు ఇవ్వకుండా దుకాణాలు తొలగించమనడం దారుణమని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాయి పీవీఆర్ ఆసుపత్రికి షోకాజ్

విజయనగరం ఫోర్ట్: శిశువుల మార్చేసిన సంఘటనపై పట్టణంలో ఉన్న సాయి పీవీఆర్ ఆసుపత్రికి డీఎంహెచ్‌ఓ డాక్టర్ సి.పద్మజ మంగళవారం షోకాజ్ నోటీస్ జారీ చేశారు. నోటీస్ అందిన 48 గంటల్లో వివరణ ఇవ్వాలని నోటీస్‌లో పేర్కొన్నారు. వివరణ ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. విచారణ నివేదికను కలెక్టర్ వివేక్ యాదవ్‌కు అందజేసినట్టు తెలిపారు. మార్చబడిన ఇద్దరు శిశువులకు, వారి తల్లులకు పీవీఆర్ ఆసుపత్రి వైద్యులు విశాఖపట్నం నుంచి టెక్నిషియన్లను తెప్పించి డీఎన్‌ఏ పరీక్ష చేయించారు. నివేదిక రావడానికి వారం రోజులు సమయం పట్టే అవకాశం ఉంది.

కిలి మంజారో అధిరోహకునికి సత్కారం



వెంకటరమణను సత్కరిస్తున్న సెట్విజ్ సీఈఓ, సిబ్బంది

విజయనగరం కంటోన్మెంట్: కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించిన మెంటాడ మండలం ఇద్దనవలస గ్రామానికి చెందిన గొర్లె వెంకటరమణను సెట్విజ్ సీఈఓ ఎం.సత్యనారాయణ తన కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. ఆఫ్రికా ఖండంలోని కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించడానికి ఈ నెల 8న బయలుదేరి హైదరాబాద్ ముంబాయి మీదుగా 11న కిలీ మంజారో చేరారన్నారు. అక్కడి నుంచి నాలుగు రోజుల పాటు సాహసమైన ట్రెక్కింగ్ ద్వారా పర్వతాన్ని అధిరోహించారన్నారు. ఈ పర్వతం 16,341 అడుగుల ఎత్తులో ఉందని, 600 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఎగురవేసినట్టు వెంకటరమణ సెట్విజ్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా సీఈఓ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ వెంకటరమణకు గతేడాది పర్వతారోహణలో డార్జిలింగ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. ఆ శిక్షణ కిలి మంజారో అధిరోహణకు ఎంతగానో ఉపయోగపడిందని చెప్పారు. సెట్విజ్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, వివి.అప్పలనాయుడు, పి.భగవాన్, దాసరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

జీడీఎస్ సిబ్బంది సమ్మెతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసాద్‌బాబు



మాట్లాడుతున్న పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసాద్‌బాబు

బొబ్బిలి రూరల్: పోస్టల్‌లో జీడీఎస్ సిబ్బంది ఈ నెల 16 నుంచి సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసాద్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన చిన్న బజారులో సబ్ పోస్టాఫీసులో విలేకరులతో మాట్లాడారు. 675మంది జీడీఎస్ సిబ్బంది ఉండగా వీరిలో 473 మంది సమ్మె చేస్తున్నారని, 202మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. బుధవారం మరో యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చిందని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్పెషల్ మెసంజర్లతో డెలివరీ చేయిస్తున్నామన్నారు. ఎస్బీ, ఆర్డీ, ఆర్‌పీఎల్ ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే దగ్గరలో పోస్టాఫీసు లేదా హెడ్ పోస్టాఫీసులో పరిష్కరించుకోవాలని సూచించారు. లెటర్స్, పార్సిళ్లు ఏవైనా మీకు వచ్చినట్లు తెలిస్తే ఏదైనా ఐడీ ప్రూఫ్ తీసుకుని పోస్టాఫీసుకు వెళ్తే వెంటనే డెలివరీ ఇస్తారని తెలిపారు. అదనపు సిబ్బందితో ప్రజలకు ఇబ్బంది లేకుండా పని చేయిస్తున్నామని ఆయన తెలిపారు.

పోరాటాలకు యువత సన్నద్ధం కావాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు

విజయనగరం పూల్‌బాగ్: పోరాటాలకు యువత సన్నద్ధం కావాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు పిలుపునిచ్చారు. ఎల్‌బీజీ సమావేశంలో ఆయన మంగళవారం మాట్లాడారు. సెప్టెంబరు 24, 25 తేదీల్లో డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల్లో నిరుద్యోగం, విభజన చట్టం అమలు, ప్రత్యేక హోదా, నిరుద్యోగ భృతి, యూత్ పాలసీ, ఖాళీల భర్తీ, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలపై చర్చించి, భవిష్యత్ పోరాటాలు రూపొందిస్తామన్నారు. ఆ పోరాటాలకు యువతను సన్నద్ధం చేసేందుకు అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించి రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 2.21 లక్షల ఖాళీలు నింపడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు చేసిన మోసం ఫలితంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. దీనిపై పోరాడేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ సిహెచ్.ముఖేష్, కె.రామస్వామి, పి.మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కార గ్రహీతకు శుభాకాంక్షలు



చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం స్వీకరిస్తున్న శ్రీ బి.శ్యామలరావు గారు GCC సేల్స్ మేన్, వేటగానివలస.
అధ్యక్షులు : సాలూరు GCC ఉద్యోగుల సంఘం

విధి నిర్వహణలో విశిష్ట సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ఉత్తమ సేవా పురస్కారం స్వీకరించిన మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఎస్.భాస్కరరావు B.A, BL GCC డివిజనల్ మేనేజర్, పార్వతీపురం
బి.నరసింహులు GCC మేనేజర్, సాలూరు
ఎస్.శ్రీనివాసరావు GCC మేనేజర్, పార్వతీపురం
ఎమ్.వి.రమణ GCC మేనేజర్, జి.ఎల్.పురం

కుటుంబసభ్యులు భార్య : బి.పార్వతి
కుమార్తెలు : బి.నవ్య సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
బి.జ్ఞానేశ్వరి Ag. B.Sc (పంజాబ్)

పార్వతీపురం డివిజన్ GCC ఉద్యోగుల సంఘం


కెమేరాతో దర్శకుడు ఆదిత్య

☛ ఉత్తమ డైరెక్టర్‌గా పీసీ ఆదిత్య
☛ మొదటి చిత్రం.. 'పిల్లలు కాదు పిడుగులు'
☛ ఆర్థికంగా ఆదుకున్నది 'రుతురాగాలు'

డైరెక్టర్ మేడ్ ఇన్ కమ్మపల్లి

వేపాడ: పీసీ ఆదిత్య.. పరిచయం అవసరం లేని సినీ డైరెక్టర్. ఆయనది మన విజయనగరం జిల్లా వేపాడ మండలం కుమ్మపల్లి గ్రామం. ఒక్కోమెట్టు ఎక్కుతూ సినీ పరిశ్రమలో తనకంటూ స్థానం సంపాదించుకున్నారు. ఇప్పుడు ఉత్తరాంధ్రా కళాకారులతో సందేశాత్మక చిత్రాల రూపకల్పనలో బిజీ అయ్యారు. ఉత్తరాంధ్రలోని అందమైన ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన 'సాక్షి'తో కాసేపు ముచ్చటించారు. తన విద్యార్థి, ఉద్యోగ, సినీ ప్రస్థానాన్ని వివరించారు. ఆయన మాటల్లోనే...

మాది విజయనగరం జిల్లా వేపాడ మండలం కుమ్మపల్లి. తల్లిదండ్రులు పోతుగంటి నర్సమాంబ, రామజోగారావులు. కుమ్మపల్లిలో 40 ఏళ్లపాటు కరణంగా రామజోగారావు పనిచేశారు. ఎంఏ పొలిటికల్ సైన్స్‌ను ఆంధ్రాయూనివర్సిటీలో పూర్తిచేసాను. పాత్రికేయుడిగా పనిచేస్తుండగా జంధ్యాలతో పరిచయం ఏర్పడింది. కె.కోటపాడులో జంధ్యాల సారథ్యంలో తీసిన సినిమాలో అవకాశం వచ్చింది. ఓ వైపు పాత్రికేయునిగా, మరో వైపు సినీ పరిశ్రమలో అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేశాను. 1992 ఆగస్టు 29న సినీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్ వచ్చింది. అప్పట్లో సినీహీరో కృష్ణతో పరిచయం ఏర్పడింది. ఆయన 2002లో నటించిన 'పిల్లలు కాదు పిడుగులు' సినిమాకు డైరెక్టర్‌గా వ్యవహరించాను. ఈ చిత్రానికి నంది అవార్డులు వరించాయి. కాంతారావు, పి.ఎల్.నారాయణ లాంటి కళాకారులతో తీసిన సినిమాకు అప్పటి ప్రభుత్వం పన్ను రాయితీ సైతం ఇచ్చింది. అప్పటి పరిస్థితుల ప్రభావంతో గ్రామం విడిచి వెళ్లి కష్టాలు ఎదురైనా నచ్చిన రంగంలో లక్ష్యాన్ని చేరుకోవడం ఆనందంగా ఉంది.


దాసరితో ప్రశంసలు అందుకుంటున్న డైరెక్టర్ ఆదిత్య(ఫైల్‌ఫొటో)

రుతురాగాలు ఆదుకుంది..

1999లో ఋతురాగాలు సీరియల్‌కు డైరెక్టరుగా వ్యవహరించా. ఇది ఆర్థికంగా ఆదుకుంది. ఈ సీరియల్‌కు నలుగురు వ్యక్తులం డైరెక్టర్లుగా పనిచేసాం. సుమారు 680 ఎపిసోడ్‌లను రెండున్నర ఏళ్ల పాటు తీశాం. సినీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు అలవాటు పడ్డాం. డిజిటల్ టెక్నాలజీపై అవగాహన పెరిగింది. తక్కువ బడ్జెట్‌తో ఆరునెలల 20 రోజుల్లో 6 పాటలతో 'ఇదీ ప్రేమంటే ' సినీమా తీశాం. దాసరి స్ఫూర్తితో షార్ట్ పిల్మ్ కలచ్రల్ తీయటానికి ఆరురోజుల పాటు 64 సినిమాలు నిర్మించాం. 100 రోజుల్లో 100 షార్ట్ ఫిల్మ్‌స్ తీసిన ఘనత దక్కించుకున్నాం.

ప్రశంసల జల్లు...

2013 సంవత్సరంలో సాయికిరణ్ హీరోగా 'కిట్టుగాడు' సినిమాను 2013 డిసెంబర్ 07న రిలీజ్ చేశాం. దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరణాన్ని 'వైఎస్ మహాప్రస్థానం' పేరుతో నిర్మించిన వీడియో మన్ననలు అందుకుంది. ఇప్పటివరకు పిల్లలుకాదు పిడుగులు, కిట్టిగాడు, ఇదీ ప్రేమంటే, వై.ఎస్.మహాప్రస్థానం, ఆడవిలో ఏం జరిగింది, రేపటి పౌరులు, రెండు తదితర 12 సినిమాలకు డైరెక్టరుగా వ్యవహరించా. 2013లో 100 రోజుల్లో 100 షార్ట్ ఫిల్మ్‌లు తీసినందుకు ఢిల్లీ లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు సొంతమైంది. 2016లో సింగపూర్ ఓపెన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బాహుబలిలోని దండాలయ్యా... సినీ గీతాన్ని రైతులకు అనువదించి సందేశాత్మక వీడియోను ఆవిష్కరించాం. దీనికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మెచ్చుకున్నారు. జ్ఞాపికతలతో సత్కరించారు. దీనిని హిందీలో నిర్మించాలని సూచించారు. నచ్చిన రంగంలో కష్టాలు ఎదురైనా ముందుకు సాగవచ్చని, యువత ఆ దిశగా పయనించాలని సందేశమిచ్చారు.


ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్‌తో ఆదిత్య

మట్టి బొమ్మలే


విగ్రహాలు తయారుచేస్తున్న రమణమ్మ

బొబ్బిలి రూరల్: గణపతి పూజకు మట్టిబొమ్మలు సిద్ధమయ్యాయి. పలు ప్రాంతాల్లో కుమ్మర్లు, కళాకారులు మట్టి విగ్రహాలను సిద్ధం చేశారు. అమ్మకానికి పెట్టారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పర్యావరణ ప్రేమికులు ఉచితంగా పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల పంపిణీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలంటూ పర్యావరణ ప్రేమికులు పిలుపునిస్తున్నారు.

పంపణీకి 'పీసీబీ' సిద్ధం


పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయక ప్రతిమలు

విజయనగరం అర్బన్: పర్యావరణాన్ని పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తామని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ప్రాంతీయ కార్యాలయ ఇంజనీర్ టి.సుదర్శనం మంగళవారం తెలిపారు. 24న పట్టణంలోని పలు కూడళ్లలో ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. 12 వేల ప్రతిమలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పంపిణీకి పలు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు విజయనగరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, కలెక్టరేట్ కార్యాలయం, రింగ్‌రోడ్డు, రైతుబజారు, మూడులాంతర్ల జంక్షన్, బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్, చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్, శ్రీకాకుళం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ఏడు రోడ్ల కూడలి, మున్సిపల్ కార్యాలయం ఎదుట, చిలకపాలెం జంక్షన్లలో పంపిణీ చేస్తామన్నారు. భక్తులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మట్టి బొమ్మలతో పర్యావరణ పరిరక్షణ


కన్యకపరమేశ్వరి కోవెల వద్ద మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

విజయనగరం టౌన్: మట్టిబొమ్మలు పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గాజుల రేగ నారాయణ పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు అన్నారు. కృష్ణమయ్య సంకీర్తనల పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారీలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రచార కన్వీనర్ రామానాయుడు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన బొమ్మలను నిషేధించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక కన్యకపరమేశ్వరీ అమ్మవారి ఆలయం ఆవరణలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, కోశాధికారి పచ్చిగుళ్ల రామారావు, కార్యదర్శి వెత్సా సత్యనారాయణమూర్తి, ఎంసీహెచ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

శ్రీమయూరీ విద్యార్థులకు రాష్ట్రస్థాయి బిర

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయుల సమక్షంలో శ్రీ మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ ఈ నెల 26న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో 'అన్నమయ్య పద నృత్య యజ్ఞం' నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జిల్లా నుంచి శ్రీ మయూరీ నృత్యాలయ శ్రీదేవీకృష్ణకు నాట్యగురువుగా 'శ్రీకళా సారథి' బిరుదుతో నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న 11 మంది విద్యార్థినులకు 'కళా మయూరి' బిరుదుతో సత్క
మేరకు నిర్వాహకుల నుంచి మంగళ
అందాయని నాట్యగురు శ్రీదేవీ తెలిపారు.
సంస్థకు అవకాశం కల్పించినందుకు ము
ఆర్ట్ అకాడమీ అధ్యక్షుడు ఎన్.అరుణ క
తెలిపారు.

అవార్డులు, బిరుదులు అందుకోబోత
శ్రీమయూరీ నృత్యాలయ నిర్వాహక

పూజిద్దాం

నేడు 'సాక్షి' ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విజయనగరం టౌన్: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా.. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలనే స్ఫూర్తిని నింపేందుకు సాక్షి దిన పత్రిక ముందడుగు వేసింది. స్పార్క్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మట్టి గణపతి ప్రతిమలను కోట జంక్షన్ వద్ద గల జీయర్ కాంప్లెక్‌లోని 'సాక్షి' కార్యాలయం ఎదురుగా భక్తులకు అందజేయనుంది. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోగలరు.



సెల్ఫీ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్

ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ రేపు

విజయనగరం మున్సిపాలిటీ: యూత్‌ఫర్ హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయనగరం పట్టణంలోని సింహాచలం మేడ జంక్షన్‌వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని సొసైటీ అధ్యక్షుడు గణేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకవ్రత కథ పుస్తకం కూడా అందజేస్తామన్నారు. పట్టణ ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రెండువేలు ప్రతిమలు సిద్ధం

చీపురుపల్లి: పట్టణానికి చెందిన సురేష్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసేందుకు చీపురుపల్లిలో 2 వేలు మట్టి వినాయక ప్రతిమలను సిద్ధంచేయించారు. బుధవారం నుంచి మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తామని సంస్థ వ్యవస్థాపకుడు గవిడి సురేష్ తెలిపారు. అలాగే, ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీకి సిద్ధమైనట్టు ఆ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ వెల్లడించారు.



మట్టివినాయకుడిని తయారుచేస్తున్న ఎస్.ఐ

మట్టి ప్రతిమలను పూజిద్దాం

జామి: వినాయకచవితి సందర్భంగా ప్రజలు అందరు మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలని ఎస్ఐ ఎస్.రాజు పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఎస్ఐ స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగులు, రసాయనలతో పూసిన విగ్రహాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని, చర్మవ్యాధులు వ్యాప్తిచెందుతాయన్నారు. ప్రతిఒక్కరూ మట్టివిగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు.

...దులు

...ంచనున్నారు. ఈ ...వారం ఉత్తర్వులు ... జిల్లా నుంతి తమ ...వ్యగోపాల కల్చరల్ ...ల్యాణికి కృతజ్ఞతలు



...న్న విద్యార్థులతో ...కురాలు శ్రీదేవీకృష్ణ

ప్రథమ స్థానంలో నిలబెట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అరుణకుమారి

- బాలికల జట్టు కోచ్ అండ్ మేనేజర్‌లుగా మహిళా పీఈటీలు వ్యవహరించాలి
- వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో డీఈఓ ఎస్.అరుణకుమారి

విజయనగరం మున్సిపాలిటీ: క్రీడల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలబెట్టాలని డీఈవో ఎస్.అరుణకుమారి పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఆడిటోరియంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాలకు చెందిన పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడా జట్ల ఎంపిక వేదికలు, తేదీలు ఖరారుతో పాటు పాఠశాల స్థాయి క్రీడాకారులకు నిర్వహించే గ్రిగ్స్ పోటీలపై చర్చించారు. 34 క్రీడాంశాల్లో వెయ్యి మంది క్రీడాకారులు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనగా 65 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు అర్హతసాధించారన్నారు. ఇకపై ఆన్‌లైన్‌లో క్రీడాకారుల వివరాలను నమోదు చేయాలన్న అంశాన్ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న జిల్లా బాలికల జట్టుకు కోచ్ అండ్ మేనేజర్‌లుగా మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు వెల్లాల్సిందేనన్నారు. వివిధ క్రీడా సంఘాలన్నీ సంయుక్తంగా ఈ పోటీల విజయవంతం చేయాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఒక్కో క్రీడాంశానికి సంబంధించి ముగ్గురు క్రీడాకారులు మాత్రమే హాజరుకావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అయితే 9, 10 , ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఒక్కొక్కరి నుంచి రూ.3 చొప్పున వసూలు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం అందించాలని సూచించారు. జోన్–1 కస్పా, జోన్–2 ధర్మవరం, జోన్–3 గజపతినగరం, జోన్–4 చీపురుపల్లి, జోన్–5 ఉద్దవోలు, జోన్–6 పార్వతీపురం ప్రాంతాల్లో ఈ ఏడాది పోటీలు నిర్వహించేందుకు సంబంధిత పాఠశాల హెచ్ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు సహకారం లేకున్నా ప్రజా సహకారంతో అన్ని క్రీడా పోటీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎన్.సూర్యారావు మాట్లాడుతూ పాఠశాల క్రీడలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని, క్రీడా రంగంల్లో జిల్లా ప్రగతి పథంలో నడిచేందుకు అందరూ కలిసిగట్టుగా కృషి చేద్దామన్నారు. సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లింగేశ్వరరరెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి కేవీ ప్రభావతి, వీడీఎస్ఎస్ఏ కార్యదర్శి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.



హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు

24 నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

- షెడ్యూల్ ఖరారు

విజయనగరం మున్సిపాలిటీ: పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దోహదపడే స్కూల్‌గేమ్స్ అండర్–14, 17, బాల, బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల వేదికలు, తేదీలు ఖరారయ్యాయి. డీఈవో ఎస్. అరుణకుమారి నేతృత్వంలో జరిగిన సమావేశానికి జిల్లా వ్యాప్తంగా గల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాల పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకాగా... అందరి ఆమోదం మేరకు వేదికలు నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.వి.ప్రభావతి జాబితాను ప్రకటించారు. ఆయా క్రీడాంశాల్లో ఆసక్తి గల క్రీడాకారులు ఆయా తేదీల్లో ఎంపిక ప్రాంగణం వద్దకు హాజరుకావాల్సి ఉంటుందని సూచించారు. అండర్–14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2004 తరువాత, అండర్–17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2001 తరువాత జన్మించి ఉండాలన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు విధిగా ఆధార్‌తో పాటు ముందు తరగతి మార్కుల జాబితా, వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 97016 56856 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.



శిక్షణలో పాఠశాల విద్యార్థులు

ఎంపిక పోటీల షెడ్యూల్

తేదీ	క్రీడాంశం	విభాగం	వేదిక
24	క్రికెట్	అండర్–14	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
24	బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్	అండర్–14/17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
24	లాన్‌టెన్నిస్	అండర్–14/17	సిటీ క్లబ్
24	బాక్సింగ్,హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్	అండర్–14/17	రాజీవ్‌స్టేడియం
26	హకీ , ఫెన్సింగ్, ఖోఖో	అండర్–14/17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
26	వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్	అండర్–14/17	కొండవెలగాడ (నెల్లిమర్ల)
26	ఆర్చరీ	అండర్–14/17	సీతానగరం
28	యోగా, కబడ్డీ	అండర్–14/17	మున్సిపల్ కస్పా స్కూల్
28	తైక్వాండో, స్కేటింగ్	అండర్17	విజ్జిస్టేడియం
29	క్రికెట్	అండర్–17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
29	టెన్నీకాయిట్	అండర్–14/17	ఎంఆర్‌కళాశాల స్టేడియం
29	సాఫ్ట్‌బాల్	అండర్–14/17	పారాది (బొబ్బిలి మండలం)
30	వాలీబాల్	అండర్–14	రాజీవ్‌స్టేడియం
30	బ్యాడ్మింటన్	అండర్–14/17	డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియం
30	స్విమ్మింగ్	అండర్–14	డీఎస్‌ఏ అక్వా కాంప్లెక్స్
31	ఖోఖో	అండర్–17	మున్సిపల్ కస్పా స్కూల్
01–09	వాలీబాల్	అండర్–17	రాజీవ్ స్టేడియం
01–09	కబడ్డీ	అండర్–17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
04–09	తైక్వాండో	తైక్వాండో–14	ఎంఆర్‌కళాశాల స్టేడియం
04–09	అథ్లెటిక్స్	అండర్–17	విజ్జిస్టేడియం
04–09	చెస్	అండర్–14/17	జొన్నవలస
06–09	అథ్లెటిక్స్	అండర్–14	విజ్జిస్టేడియం
06–09	రైఫిల్ షూటింగ్, జూడో, బాస్కెట్‌బాల్	అండర్–14/17	విజ్జిస్టేడియం

ఉపాధి కూలీల వేతనబకాయిలు విడుదల

- డ్వామా ఇన్‌చార్జి పీడీ కె.రామచంద్రరావు



సాక్షి ఎఫెక్ట్..

లక్కవరపుకోట: ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు సంబంధించి వేతన బకాయిలు విడుదలైనట్టు డ్వామా ఇన్‌చార్జి పీడీ కె.రామచంద్రరావు తెలిపారు. సాక్షి పత్రికలో ఈ నెల 21వ తేదీన 'ఉపాధిలో గందరగోళం' శీర్షికన వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. లక్కవరపుకోట మండల కేంద్రానికి మంగళవారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే ఉపాధి కూలీలకు మూడు నెలలకు సంబంధించి సుమారుగా రూ. 43 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని వేతన దారుల వ్యక్తిగత ఖాతాలకు జమవుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఏపీడీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలకు ఉపాధి నిధులు

విజయనగరం పూల్‌బాగ్: జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల 24 గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ రూ. 3.60కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఒక్కో భవనాన్ని రూ. 15 లక్షలతో నిర్మించాలని, కన్వర్జెన్సీ కింద 90 శాతం ఉపాధి నిధులు, 10 శాతం ఇతర నిధులను జతచేసి వీటి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉపాధి నిధులను 60 శాతం మెటీరియల్ కోసం వినియోగించే విధానంలో పనులు చేపట్టాలన్నారు. కురుపాం నియోజకవర్గ పరిధిలోని కొమరాడ మండలంలో వన్నాం, ఉలిపిరి, చోళపదం, పాలెం, కొమరాడ, జిఎల్‌పురం మండలంలోని తురకనాయుడువలస, గవరంపేట, కుందర తిరువాడ, పెదమేరంగి, కుదుమ, లఖనాపురం, సాలూరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో మెంటాడ మండలం పెదమేడపల్లి, మక్కువ మండలం కన్నంపేట, వెంకట భైరిపురం, పాచిపెంట మండలం పణుకువలసకు భవనాలు మంజూరు చేశారు.

టిపుల్ తలాక్ రద్దు చరిత్రాత్మకం

- మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రేణూ సింగ్



విజయనగరం కంటోన్మెంట్: ట్రిపుల్ తలాక్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకమైనదని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రేణూ సింగ్ అన్నారు. మంగళవారం ఆమె ఇక్కడి విలేకర్లతో మాట్లాడుతూ ముస్లిం మహిళల మనోభావాలను ఇది కాపాడుతుందన్నారు. అలాగే ముస్లిం మహిళల్లో సమానత్వాన్ని కల్పిస్తుందని కూడా చెప్పారు. మహిళా సాధికారత కోసం సుప్రీం కోర్టు తీసుకున్న శక్తివంతమయిన చర్యన్నారు. వివాదాస్పద తలాక్ విధానం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం చెప్పడం ముస్లిం మహిళలను అమానుష విధానం నుంచి విముక్తి కల్పించడంలో మొదటి అడుగన్నారు.

నేడు కలెక్టరేట్‌లో టంగుటూరి జయంతి

విజయనగరం గంటస్తంభం: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. రాష్ట్ర పండగగా జరపాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అందరూ హాజరుకావాలని కోరారు.

మెడికల్ కిట్లు ఎక్కడ?

ఇంట్లో ఒకరిద్దరు పిల్లలుంటేనే వారిని సాకడం కష్టమవుతున్న రోజులివి. అలాంటిది రోజూ దాదాపు పది, పదిహేనుమంది చిన్నారులను సముదాయించి కొన్ని గంటలపాటు వారిని కూర్చోబెట్టడం అంటే మాటలు కాదు. అంగన్ వాడీ కేంద్రాల్లో ఎదురవుతున్న పరిస్థితులు ఇవే. అక్కడ ఎవరికైనా చిన్నపాటి గాయమైతే ఎక్కడకూ వెళ్లకుండా అక్కడే చికిత్స అందించాలి. గాయపడిన చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్తే మిగతా పిల్లలను ఎవరు చూసుకుంటారు. అందుకే కేంద్రాల్లోనే మెడికల్ కిట్లు అవసరం. కానీ మన సర్కారు వాటిపైనే నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది.

- అంగన్‌వాడీ కేంద్రాల్లో జాడలేని కిట్లు
- రెండున్నరేళ్లుగా సరఫరా చేయని సర్కారు
- పిల్లలకు చిన్న గాయమైనా ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి



మెడికల్ కిట్టు

విజయనగరం ఫోర్ట్:

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉండే లబ్ధిదారులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించేందుకు మెడికల్ కిట్లు అందజేసేవారు. గడచిన రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం వాటి సరఫరా నిలిపివేసింది. పసి పిల్లల ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నామని చెబుతున్న పాలకులు ఈ కేంద్రాలకు అవసరమైన మందులు సరఫరా చేయకపోవడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది.

సర్కారు నిర్లక్ష్యం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు చిన్నపాటి గాయమైనా ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. జిల్లాలో 2977 అంగన్‌వాడీ, 742 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,79.090 మంది పిల్లలు చదువుతున్నారు.

రెండున్నరేళ్లుగా...

ప్రతీ కేంద్రంలోనూ 10 నుంచి 20 మంది పిల్లలు ఉంటారు. పిల్లలు ఆడుకునేటప్పుడు కాని, సాధారణ జ్వరం, జలుబు వచ్చినట్టయితే వారికి ప్రధమ చికిత్స అందించేందుకు అంగన్ వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మెడికల్ కిట్లు సరఫరా చేసేది. ప్రతీ కిట్టులోను పారాసిటమాల్ మాత్రలు, పారాసిటమాల్ సిరప్‌లు, కాటన్, అయోడిన్, ఆయింట్‌మెంట్స్, కంటి సమస్యలకు డ్రాప్స్, గజ్జి వంటి వాటికి లోషన్, నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు ఉండేవి. కేంద్రాల్లో పిల్లలు ఎవరైనా చిన్న పాటి అనారోగ్యానికి లోనైతే వారికి మందులు అందజేసేవారు. ఇప్పుడు అపరిస్థితి లేదు. మెడికల్ కిట్లకు ఏడాదికి రూ.75 లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చవుతుంది. వీటిని భరించడం ఇష్టం లేక ప్రభుత్వం వాటిని సరఫరా చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పైనుంచి రావాల్సి ఉంది

అంగన్ వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు సరఫరా కాని మాట వాస్తవమే. వాటిని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ నుంచి సరఫరా కావాల్సి ఉంది. ఇంతవరకు రాలేదు. వచ్చిన వెంటనే సరఫరా చేస్తాం.

– **ఎ.ఇ.రాబర్ట్స్**, ఐసీడీఎస్ పీడీ

త్వరలో జిల్లాకు రానున్న కేంద్రబృందం

- ఉపాధి పనుల వివరాలు ఎంబుక్‌లో నమోదు చేయండి
- అధికారులతో జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ సమీక్ష
- ఏపీడీలకు జాబ్‌చార్ట్ తెలియకపోవటంపై అసంతృప్తి



ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం మున్సిపాలిటీ:

జాతీయ ఉపాధి హామీ కేంద్ర బృందం త్వరలో జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ పథకంలో చేపట్టిన పనుల రికార్డులను సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ ఏపీడీలు, ఏపీఓలు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. జిల్లా ,మండల, గ్రామ పంచాయతీ స్థాయిల్లో సంబంధిత అధికారులు రికార్డులను ఆప్‌టుడేట్‌గా ఉంచుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు చెల్లించే వేతనాల రికార్డులను పక్కాగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వివిధ పనుల కింద చేపట్టిన ఉపాధి హామీ పనులను ఖర్చుల వివరాలు ధ్రువీకరణతో ఎంబుక్‌లలో నమోదు చేయాలని ఆదేశించారు. పనుల వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, పనులను జియో ట్యాగింగ్, ఆన్‌లైన్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

ఏపీడీల పనితీరుపై అసంతృప్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లో పర్యవేక్షించాల్సిన ఏపీడీలకు జాబ్ చార్టుపై అవగాహన లేకపోవటంపై జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్‌చార్జ్ పీడీ వద్ద తెలుసుకుని జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించాలని చురకలంటించారు. తెర్లాం, సీతానగరం, బలిజిపేట, మెరకముడిదాం మండలాల్లో సగటు వేతనం తక్కువగా ఉండటంపై ఆరా తీశారు. మండలాలవారీగా ప్రగతిని సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అడ్వాన్సులు తీసుకుని పనులు చేపట్టని సంస్థలు, ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయటంతో పాటు పోలీస్‌కు ఫిర్యాదు చేసి, క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో డ్వామా ఇన్‌చార్జి పీడీ కె.రామచంద్రరావు, ఉపాధి మామీ ఏపీడీలు, ఏపీఓలు, క్షేత్ర సహాయకులు, పాల్గొన్నారు.

మెటలర్జికల్‌తో మెరుగైన ఉపాధి

- జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు

విజయనగరం అర్బన్:

ఇంజినీరింగ్ విద్యారంగంలోని మెటలర్జికల్ కోర్సులో ఉద్యోగావకాశాలు అధికంగా ఉంటాయని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక జేఎన్‌టీయూ కళాశాల ప్రాంగణంలో మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'అడ్వాన్సెస్ ఇన్ కంపోజిట్స్ అండ్ ఫెర్రో అల్లోయ్ టెక్నాలజీ' అనే అంశంపై మంగళవారం జరిగిన ఒకరోజు జాతీయ సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాజా పరిశోధనాంశాలపై చేపడుతున్న ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగ అధిపతి ప్రొఫెసర్ జి.స్వామినాయుడు మాట్లాడుతూ నూతన ఉత్పత్తుల తయారీ, విభిన్న రకాల ఉత్పత్తులను సులువుగా తయారు చేసే నూతన ఒరవడిని తెలుసుకొనే పరిశోధనలకు సంబంధించి ఈ సదస్సులో సమీక్షిస్తామన్నారు. ఈ సాంకేతికతను ఎక్కువగా స్టీల్ తయారీలోనూ, కొత్త వస్తువుల ఉత్పాదనతో ఉపయోగిస్తూ ఉంటారని వివరించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 50 మంది హాజరయ్యారు. సదస్సుకు కో–ఆర్డినేటర్‌గా షేక్ కరీముల్లా వ్యవహరించారు. నాలుగు సెషన్స్‌లో జరిగిన ఈ సదస్సులో సీహెచ్.సాంబశివరావు, పి.సాయిమణి, కె.వి. నాయుడు, పి.గణేష్ వివిధ అంశాలపై విరించారు.

ఇసుక రీచ్‌లకు అధికారుల పరుగులు



లోగిశలో ఇసుక సరఫరాపై ఆరా తీస్తున్న తహసీల్దార్

- సాక్షి వార్తకు స్పందించిన యంత్రాంగం

గజపతినగరం రూరల్: ట్రాక్టర్ ఇసుక ధరను అదికారులు గతంలో రూ. 1500గా నిర్ణయించగా... గజపతినగరం, గుర్ల, నెల్లిమర్ల మండలాల్లోనూ అంతే ధర ఉంటుందని మంత్రి సుజయకృష్ణ రంగారావుతో పాటు పలువురు అధికారులు స్పష్టం చేశారు. దానికి భిన్నంగా జరుగుతోందనీ, ఇష్టానుసారం రేటు పెంచేస్తున్నారని తెలిజేస్తూ 'రేటు మారలే' అన్న శీర్షికతో సాక్షి దిన పత్రికలో మంగళవారం వచ్చిన కథనంతో అధికారులు స్పందించారు. ఆయా రీచ్‌లకు పరుగులు తీశారు. తహసీల్దార్ బి.శేషగిరిరావు లోగిశ గ్రామానికి వెళ్లి రైతులతో, ట్రాక్టర్ యజమానులతో చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే అదనంగా ఒక్క పైసా తీసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమాలపైనా... అదనంగా కాసులు వసూలుపైనా... తమ దృష్టికి ఫిర్యాదు వచ్చినట్లయితే తప్పనిసరిగా చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఇసుక తరలించాలని గ్రామస్తులతో సంతకాలు సేకరించి జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు ఆర్ఐ సంజీవ్ కుమార్‌తో పాటు సర్పంచ్ లోగిశ అమ్మన్న ఉన్నారు.

ఇంకెన్నాళ్లు

- మూడేళ్లుగా జిల్లాకు రాని జైకా నిధులు
- ప్రతిపాదనలే తప్ప నిధులు విడుదల కాని వైనం
- పట్టించుకోని పాలకులు
- రోజురోజుకు దిగుజారుతున్న ప్రాజెక్టుల ప్రమాణాలు


ఆండ్ర ప్రాజెక్ట్

విజయనగరం గంటస్తంభం: సాగునీటి ప్రాజెక్టులకు జైకా సాయం అందని ద్రాక్షగా ఉంది. మూడేళ్లుగా ఒక్క రూపాయి నిధులు కూడా రాలేదు. పాలకులు, అధికారులు ఇదిగో అదిగో అంటూ కాలక్షేపం చేయడం తప్పా నిధులు రప్పించే ప్రయత్నం చేయడం లేదు. ఉన్నత స్థాయిలో నిధులు మంజూరుకు ప్రయత్నించే నాయకులు జిల్లాలో లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. దీంతో ప్రాజెక్టులు కింద పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.

ప్రాజెక్టుల ఆధునీకరణకు అవసరమైన నిధులు

ఆండ్ర ప్రాజెక్టు	:రూ.25 కోట్లు
పెద్దగెడ్డ ప్రాజెక్టు	:28.15కోట్లు
వట్టిగెడ్డ ప్రాజెక్టు	:44.86కోట్లు
వెంగళరాయసాగర్	:65.80కోట్లు
పెదంకలాం ప్రాజెక్టు	:17.80కోట్లు

ప్రతిపాదనలు వెళ్లినా ఫలితం శూన్యం..

జిల్లాలో తోటపల్లి, జంఝావతి, పెద్దగెడ్డ, వెంగళరాయ, పెదంకలాం, వట్టిగెడ్డ, ఆండ్ర, తాటిపూడి జలాశయాలు ఉన్నాయి. తోటపల్లి నిర్మాణంలో ఉన్నందున ప్రత్యేకంగా నిధులు అవసరం లేదు. మిగిలిన అన్ని ప్రాజెక్టులు గతంలో నిర్మించి ప్రస్తుతం నీటి సరఫరా చేస్తున్నాయి. నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రాజెక్టు ఆధునీకరణ, ఆయకట్టు విస్తీర్ణ పనులకు నిధులు అవసరమే. దీంతో జంఝావతి ప్రాజెక్టు మినహా అన్ని ప్రాజెక్టులకు నిధులు కావాలని ప్రతిపాదనలు పంపారు. నాలుగేళ్ల క్రితమే ఈ ప్రతిపాదనలు వెళ్లాయి. అప్పట్లో తొలి విడతగా తాటిపూడి ఆధునీకరణ పనులకు రూ.23 కోట్లు మంజూరయ్యాయి. అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ సోదరడు అప్పలనరసయ్య స్థానిక ఎమ్మెల్యేగా ఉండడంతో నిధులు తెప్పించుకోగలిగారు. తర్వాత ప్రభుత్వం మారడంతో పరిస్థితి మారింది. మిగతా ప్రాజెక్టులకు నిధులు కావాలని అధికారులు అడుగుతుండగా రాష్ట్ర ప్రభుత్వం జపాన్ అగ్రికల్చర్, ఇరిగేషన్ కో–అపరేటివ్ సోసైటీ(జైకా) పథకం కింద ఇస్తామని చెబుతోంది. కానీ మూడేళ్లలో ఒక్క పైసా విడుదల కాలేదు. దీంతో ప్రాజెక్టులు అభివృద్ధి, అధునీకరణ అటకెక్కింది.

పట్టించుకునే వారేరి..?

జైకా నిధుల కోసం ఏటా అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా కేంద్ర ప్రభుత్వం కొర్రీలు వేస్తోంది. వీటిని పరిష్కరించి నిధులు మంజూరయ్యేట్లు చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. జిల్లాకు జైకా నిధులు మంజూరు కాకపోడానికి హైడ్రాలజీ క్లియరెన్స్ కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యత గురించి స్పష్టత ఇవ్వాలని కేంద్ర జల మండలి(సీడబ్ల్యూసీ) అడగడం ఇందుకు కారణం. వాస్తవానికి నీటి లభ్యత, సరఫరా తదితర వివరాలు హైడ్రాలజీ డిపార్ట్‌మెంట్ ఇవ్వకుండా ప్రాజెక్టుల నిర్మాణం జరగదు. శివారు ప్రాంతాలకు, అదనపు ఆయకట్టుకు మిగిలి ఉన్న నీటిని ఇచ్చేందుకే ఆధునీకరణ చేయాల్సి ఉంది. దీంతో ఉద్దేశ పూర్వకంగానే కొర్రీలు పడుతున్నాయని అధికార వర్గాలే చెప్పుకుంటున్నాయి. అలాంటప్పుడు జిల్లాకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు అమరావతి, ఢిల్లీ స్థాయిలో పరిస్థితిని వివరించి నిధులు మంజూరు చేయించుకోవాలి. కానీ కేంద్రమంత్రి ఆశోక్‌గజపతిరాజు, మొన్నటి వరకు రాష్ట్ర మంత్రిగా ఉన్న మృణాళిని, ఇప్పుడున్న సుజయ్‌కృష్ణ రంగారావులు ప్రత్యేకంగా లాబీయింగ్ చేసి నిధులు తెప్పించే సత్తా లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

ఆయకట్టుకు నీరందని పరిస్థితి..

జైకా నిధులు రాకపోవడం వల్ల ఏ ప్రాజెక్టు కింద పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు అందడం లేదు. వెంగళరాయ కింద 5 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరు లేదు. పెద్దగెడ్డ, ఆండ్రలో శివారు ఆయకట్టుకు నీరు రావడం లేదు. పెదంకలాం, వట్టిగెడ్డ పరిస్థితి ఇంతే. దీంతో రైతులు పాలకులు, అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. గత పాలకులు మాదిరిగా కాస్తా శ్రద్ధ తీసుకుని నిధులు తెప్పించాలని కోరుతున్నారు.

ఎవరి ప్రాపకం కోసం శంకు స్థాపన

- గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనపై సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు

విజయనగరం పూల్‌బాగ్ : నేటికీ పార్లమెంట్ ఆమోదం పొందని గిరిజన యూనివర్సిటీకి శంకు స్థాపన చేయడమేంటని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2014 ఎన్నికల వేళ ఎవరూ అడగకుండానే పది వరాలు ప్రకటించి నేటికి ఒక్కదాన్ని కూడా అమలు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. గిరిజన యూనివర్సిటీ కోసం కొత్తవలస మండలంలో 520 ఎకరాల భూమిని అధికారులు సేకరించారని, వాటిలో చాలా వరకు భూమి గిరిజనుల సాగులోనే ఉందని, కలెక్టర్ వారిని పిలిచి వేరే చోట భూములు ఇస్తామంటే గిరిజనం అంగీకరించారని పేర్కొన్నారు. కానీ కలెక్టర్ ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని వివరించారు. ఇటీవల మంత్రి సుజయకృష్ణ రంగారావు, ఎస్‌కోట ఎమ్మెల్యే కె.లలితకుమారి ఆదరబాదరాగా యూనివర్సిటీకి శంకుస్థాపన చేసేశారు. కానీ ఇప్పటివరకు యూనివర్సిటీ నిర్మాణానికి పార్లమెంట్ అనుమతులు ఇవ్వలేదని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఎవరి ప్రాపకం కోసం ఇంత తొందరగా శంకుస్థాపన చేశారని ఆయన ప్రకటనలో ప్రశ్నించారు. జిల్లాలో ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్‌పర్సన్ ఉన్నారని, వారిలో ఒక్కరికి చెప్పకుండా ఎందుకు శంకుస్థాపన చేశారని ఆయన ప్రశ్నించారు.

నదుల సంరక్షణ ఉద్యమానికి మద్దతు పలకండి

- కలెక్టరు వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: దేశంలో నదులను కాపాడేందుకు చేపట్టిన నదుల సంరక్షణ ఉద్యమానికి అందరూ మద్దతు ఇవ్వాలని కలెక్టరు వివేక్ యాదవ్ కోరారు. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో చేపట్టిన నదుల సంరక్షణ ఉద్యమం పోస్టర్‌ను కలెక్టరు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సద్గురు జగ్గీ వాసుదేవ్ నేతృత్వంలో చేపట్టిన ఈ ఉద్యమం ద్వారా ప్రజల్లో నదుల సంరక్షణపై అవగహన ఏర్పడుతుందన్నారు. 2030 నాటికి మన అవసరాలకు కావాల్సిన నీటిలో 50శాతం మాత్రమే లభ్యమవుతుందన్నారు. ఇప్పటి నుంచి మేలుకోకపోతే భవిష్యత్తు అంధకారమవుతుందని వ్యాఖ్యానించారు. దేశానికి నదులే జీవనాడులని, ప్రస్తుతం నదులన్నీ ప్రమాదకర స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. మన నదులను కాపాడుకునే అవకాశం మనచేతుల్లో ఉందన్నారు. నదుల సంరక్షణ ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు 8000980009 నంబర్‌కు మిస్ కాల్ ఇవ్వాలని సూచించారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


పథకాల బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

విజయనగరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, ఈ మేరకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలకపాటి సన్యాసిరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతి వేడుకలు స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగాయి. దీనిలో పాల్గొన్న ఆయన తొలుత కేంద్ర పథకాల గురించి వివరించే బుక్‌లెట్‌ను విడుదల చేశారు. తర్వాత మాట్లాడు తూ బుక్‌లెట్‌ను బూత్ అధ్యక్షుడు తమ పరిధిలో పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, పట్టణ అధ్యక్షుడు సత్తి అచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎన్నికష్ణ, మునిరామకృష్ణ, కర్రి గోపాల రెడ్డి, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి కూర్మారావు, శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

అవినీతి తప్ప అభివృద్ధి జాడే లేదు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం,ఇతరులు

శృంగవరపుకోట: రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి తప్ప అభివృద్ధి జాడే లేదని, అక్రమ గంజాయి వ్యాపారానికి ఎస్‌కోటను అడ్డాగా మార్చారని, మట్టి, ఇసుక, గనులు, నిధులు తినేసిన టీడీపీ నాయకులు ఇప్పుడు గంజాయి అమ్మకాల మీద పడ్డారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మండిపడ్డారు. మంగళవారం ఆయన స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడారు. ఎస్‌కోట నుంచి పలు రాష్ట్రాలకు గంజాయి సరఫరా అవుతుందన్నారు. అరుకును దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు తన పార్టీ నేతలతో గంజాయి సాగు చేయించి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు గంజాయి అమ్మకాల్లో భాగస్వాములై ఉన్నారని ఆరోపణలు రావడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ఎస్‌కోట ఎమ్మెల్యే లలితకుమారి నీరు – చెట్టు పనులను బినామీలతో చేయిస్తూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. లంచానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఆమె తయారయ్యారని వ్యాఖ్యానించారు. విశాఖ భూ కుంభకోణంలో ఆమె కీలక పాత్రదారన్నారు. అప్పట్లో రైతులకు రుణామాఫీ చేసి వైఎస్సార్ దేవుడైతే నేడు రైతులు గిట్టుబాటు ధరలు లేక వలసలు పోతున్నారన్నారు. అబద్ధాల్లో మంత్రి లోకేష్ తండ్రిని మించిన తనయుడని వ్యాఖ్యానించారు. ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. కానీ 500 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. అక్టోబర్ 27 నుంచి రైతు భరోసా పేరుతో వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి తిరుపతి నుంచి పాదయాత్ర చేస్తున్నారని, నవరత్నాల్లాంటి ప్రజారంజక పాలనను అందించేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రానున్న కాలంలో జనరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు షేక్ రెహ్మాన్, మమ్ములూరి జగన్నాథం, దుళ్ల మహేష్, వి.జ్యోతిప్రకాష్ పాల్గొన్నారు.

ఇంటింటా గ్రంథాలయానికి విశేష స్పందన


పుస్తకాలను అందిస్తున్న గ్రంథాలయ సంఘం ప్రతినిధులు

విజయనగరం అర్బన్: ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ చేట్టిన ఇంటింటి గ్రంథాలయం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ఎస్ఎస్.రాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీనియర్ ఆడిటర్ పూసర్ల రామచంద్రరావు ఇంటికి వెళ్లి వివిధ పుస్తకాలను అందించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం పెంపొందించేందుకు ఇంటింటి గ్రంథాలయాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వెయ్యి రూపాయలు చెల్లించిన వారికి రూ. 2 వేల విలువైన విజ్ఞాన దాయక పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.

గుర్ల గ్రామానికి జ్వరం వచ్చింది


బోరు వద్ద నిలిచిన నీరు


జ్వరంతో మంచం పట్టిన కర్రి అప్పలనాయుడు

మెంటాడ(సాలూరు): సాలూరు మండలంలోని గుర్ల గ్రామస్థుల్లో చాలా వరకు జ్వరంతో బాధపడుతున్నారు. ప్రతీ ఇంటిలోనూ ఒకరో, ఇద్దరో జ్వరానికి చికిత్స పొందుతున్నారు. వాడుక నీరు, వర్షపు నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడం, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండిపోవడం, వాటినే స్థానికులు తాగడం వల్ల జ్వరాలు వస్తున్నట్లు పలువురు గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామం మధ్యలో పెంటకుప్పలు వేయడం, చెత్తా చెదారాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం, పరిసరాల పరిశుభ్రతను పాటించకపోవడం కూడా జ్వరాల రాకకు కారణంగా ఉంది. కొరిపిల్లి ఎరుకునాయుడు, కొయ్యాన సత్యం, పల్లి అప్పలనాయుడు, లగుడు ఎరుకులమ్మ, కొయ్యాడ కృష్ణమ్మ, చలుమూరి జగదీష్, పల్లి లక్ష్మణరావు, గొర్లె దేముడమ్మ, గండ్రేటి లక్ష్మణరావు, పాశల సింహాచలం, రొంగలి జాన్, పుర్నాన తరుణ్, కంతా రమణ, రొంగలి అప్పన్న, గొర్లె రామయ్యమ్మ , గండ్రేటి చిమ్మ, కర్రి అప్పలనాయుడు తదితరులు జ్వరాలతో బాధపడుతున్నట్లు స్థానికులు వివరిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది గజపతినగరం, విజయనగరం ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది వచ్చినట్లు పేర్కొంటున్నారు. వైద్య సిబ్బంది మూడు రోజులుగా సేవలు అందిస్తున్నా ఫలితం లేకపోవడంతో మంగళవారం మెంటాడ పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక ప్రత్యేక వైద్య శిబిరాన్ని గ్రామంలో నిర్వహించారు. 48 రోగులు ఈ శిబిరంలో పాల్గొనగా 13 మంది రక్తనమూనాలను సేకరించినట్లు డాక్టర్ తెలిపారు.

కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కరీం

విజయనగరం ఫోర్ట్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అబ్దుల్ కరీం నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ కార్యాలయంలో మంగళవారం డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు కరీంకు నియమాక పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన కరీం మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీల అభివృద్ధికి తోడ్పడతానన్నారు. కార్యక్రమంలో ఖలీల్, షరీఫ్, ఖాదర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

లాక్డ్ హౌస్ సిస్టమ్‌ను వినియోగించుకోవాలి

విజయనగరం టౌన్: పట్టణ వాసులు ఊరు వదిలి వెళ్లేటపుడు పోలీసులు అందిస్తున్న లాక్డ్ హౌస్ సిస్టమ్‌ను వినియోగించుకోవాలని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్‌తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జన సంచారం లేని ప్రాంతాల్లో గస్తీ ఉంటుందని, ప్రజలు లాక్డ్ హౌస్‌సిస్టమ్ యాప్ ద్వారా సమాచారం ఇస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, అది పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమై ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సత్‌ప్రవర్తనతో మెలిగితే షీట్‌లు తొలగిస్తాం


మాట్లాడుతున్న డీఎస్పీ ఎవి.రమణ

విజయనగరం టౌన్: దోపిడీలు, దొంగతనాలు, తగదాల్లో నింధితులుగా ఉన్న వారు సత్ప్రవర్తనతో ఉంటే కేసులు ఎత్తివేస్తామని వన్‌టౌన్ డీఎస్పీ ఎవి.రమణ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్‌లోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో కేసుల్లో చార్జిషీట్‌లు నమోదైన వారితో సమావేశం నిర్వహించారు. ఐదేళ్లుగా ఎవరైతే బాగా మెలిగారో వారిపై ఉన్న రౌడీ షీట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి వివరాలన్నింటిని తెలుసుకున్నారు.

వల్లీదేవసేనునికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

విజయనగరం టౌన్: స్థానిక సిటీ బస్టాండ్ ఆవరణలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కొలువైన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు వికె.గాయత్రీశర్మ ఆధ్వర్యంలో విశేష పూజాధికాలు నిర్వహించారు. వేకువ జామునుంచి స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

మొక్కలు నాటిన వాట్ సభ్యులు

విజయనగరం కంటోన్మెంట్: కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో వాట్ సంస్థ సభ్యులు మంగళవారం మొక్కలు నాటారు. సంస్థ డైరెక్టర్ మద్దిల సోంబాబు, సభ్యులు జయశ్రీ, శ్రావణి, ప్రసాద్, రోహిత్, భార్గవ, శృతి, పద్మ, కుమార్, యశ్వంత్, గురునాథ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ల కారణంగా తోటలు, పెద్ద వనాలను నరికివేయడం వల్ల విజయనగరం పట్టణ ప్రాంతం మరింత వేడిగా ఉంటోందనీ, దీనిని నివారించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలనీ కోరారు.

అవకాశాలు వినియోగించుకోవాలని పిలుపు



మొక్కలు నాటుతున్న వాట్ సభ్యులు

విజయనగరం పూల్‌బాగ్: యువత అభివృద్ధి అవకాశాలను వినియోగించుకోవాలని రాజీవ్ గాంధీ యువజన అభివృద్ధి సంస్థ ప్రోగ్రాం ప్రిన్సిపాల్, ఎంఆర్ పీజీ కళాశాల ప్రొఫెసర్ కె రమణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక లంకాపట్నం బంగారమ్మకాలనీలో నిర్వహించిన యువజన సదస్సులో ఆయన మాట్లాడారు. యువత స్వయం సాధికారత సాధించాలన్నారు. చెడు వ్యసనాలను వదిలేయాలని సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పట్టుదలతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అసిస్టెంట్స్ ఉదయ్‌కుమార్, కృష్ణాజీ, సన్యాసప్పడు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

తవ్వేసి వదిలేస్తున్నారు


సమస్యలపై ఫిర్యాదు చేస్తున్న మహిళలు

విజయనగరం మున్సిపాలిటీ: అభివృద్ధి పేరిట చేపడుతున్న కార్యక్రమాల్లో రోడ్లను తవ్వి రోజుల తరబడి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మా ప్రాంతంలో చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు.
అడిగితే సమాధానం చెప్పే వారు లేకుండాపోతున్నారు. మీరైనా పట్టించుకుని సమస్య పరిష్కరించాలంటూ మున్సిపాలిటీ పరిధిలోని 40వ వార్డుకు చెందిన పలువురు మహిళలు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఇన్‌చార్జి కమిషనర్ కె.కనకమహాలక్ష్మి అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తాగు నీటి కుళాయిలు మంజూరు, పారిశుద్ధ్య నిర్వహణ, వెలగని వీధి దీపాలు, పార్కులకు ప్ర హరీల నిర్మా ణం పలు అం శాలపై అర్జీలు వచ్చాయి. తం రా వ్రత మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చే సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీపీఓ హరిదాసు, టీపీఆర్వో సరోజిని, మేనేజర్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ తప్పనిసరి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీడీ ఇందిరారమణ

విజయనగరం రూరల్: గ్రామాల్లో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను జియోట్యాగింగ్ చేసి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎంఎస్‌బీఎం యాప్‌లో ఫొటోతో పొందుపరచాలని భోగాపురం క్లస్టర్ ఉపాధి పథకం ఏపీడీ ఇందిరారమణ తెలిపారు. భోగాపురం క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాల ఉపాధి క్షేత్ర సహాయకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ యాప్‌లో ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తేనే ఇకపై బిల్లులు వస్తాయన్నారు. ఒక్కో జియోట్యాగింగ్‌కు రూ.8 ఇస్తామన్నారు. సోమవారం నాటికి నిర్మాణాలు పూర్తి చేసుకున్న వాటిని అప్‌లోడ్ చేయాలన్నారు. ఇప్పటికీ 50 శాతం పూర్తయ్యాయని, 80 శాతం పూర్తయితే గానీ నిధులు రావన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి, భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ, విజయనగరం, గంట్యాడ మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ జేఈలు, ఏపీఓలు పాల్గొన్నారు.

ప్రాచీన సంప్రదాయాలను పరిరక్షించాలి


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వప్న హైందవి

విజయనగరం టౌన్ : మన ప్రాచీన సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందని మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి పేర్కొన్నారు. అమ్మానాన్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం టీటీడీ ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందించారు. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూర్వీకులు వాడేవారన్నారు. ప్రస్తుతం వాడుతున్న రసాయనాల వల్ల జీవరాశులకు హాని కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బుచ్చిబాబు, జి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై డెబ్రీస్‌ను తొలగించండి


విస్తరణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ కె.కనకమహాలక్ష్మి

విజయనగరం మున్సిపాలిటీ: పట్టణంలోని అంబటి సత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంక్ రోడ్డులో పేరుకుపోయిన డెబ్రీస్‌ను తొలగించాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కె.కనకమహాలక్ష్మి సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం 10వ వార్డు పరిధిలో గల రహదారి విస్తరణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన చోదకులు ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించిన ఆమె ఆ మార్గం వెంబడి పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని సూచించారు. ఈ మార్గంలో విస్తరణకు సహకరించని యజమానులతో మాట్లాడి వారి నుంచి సమ్మతి పత్రాలు తీసుకోవాలని సూచించారు.

బ్లడ్ గ్రూపు తెలుసుకోవడం తప్పనిసరి



విజయనగరం ఫోర్ట్ : పౌరులందరూ తమ బ్లడ్ గ్రూపులను తెలుసుకోవడం తప్పనిసరని గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్ అన్నారు. స్థానిక ఎస్.కె డిగ్రీ కళాశాలలో తిరుమల ఆస్పత్రి సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన ఉచిత బ్లడ్ గ్రూపు నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గ్రూపు తెలుసుకోవడం వల్ల అత్యవసర ఉపయోపడుతుందన్నారు. కార్యక్రమంలో అప్పారావు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా దాస్తే జైలే

విజయనగరం రూరల్: ఎవరైనా ఇసుకను అక్రమంగా నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తే రూ.లక్ష వరకు జరిమానా, జైలు శిక్ష విధిస్తామని తహసీల్దార్ తాడ్డి గోవిందరావు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం మండలం, పట్టణంలో ఉన్న వారు ఎవరైనా ఇసుకను గజపతినగరం, గుర్ల రీచ్‌ల నుంచి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. యూనిట్ ధర రూ. 1500 అని తెలిపారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కోసం జేఈ నుంచి అంచనాలు తెచ్చి ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ నుంచి దరఖాస్తులు తీసుకొని ఇసుక పొందవచ్చన్నారు.

స్థలం ఇవ్వాలని వినతి

విజయనగరం కంటోన్మెంట్: గోపినాథం సాంస్కృతిక సేవాసంస్థ ద్వారా గ్రంథాలయ స్థాపనకు అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కోరారు. ఏటా కళాకారులను అవార్డులు, సన్మానాలతో ప్రోత్సహిస్తున్నామని వారు తెలిపారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు జ్ఞానం అందించేందుకు గ్రంథాలయాన్ని నిర్మించే యోచన చేస్తున్నట్లు వివరించారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

విజయనగరం కంటోన్మెంట్: వినాయక చవితిని పురస్కరించుకుని తెలుగు యువత ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కోట జంక్షన్‌లో నిర్వహించనున్నట్టు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగ సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

హెచ్‌ఐవీ పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

విజయనగరం టౌన్: ది గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ బాధిత పిల్లలు 50 మందికి మంగళవారం పౌష్టికాహారాన్ని విజయా నెట్‌వర్క్ సంస్థ నిర్వహకులు అందించారు. స్థానిక కంటోన్మెంట్‌లో ఉన్న కార్యాలయ ప్రతినిధి బి.సూర్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ నెలా పెసలు, శనగలు, రాగి పిండి, బెల్లం వంటి పౌష్టికాహార దినుసులను విజయా నెట్‌వర్క్ సాయంతో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సభ్యులు కెఆర్‌కె.రాజు, మంజుల, ధవళ సర్వేశ్వరరావు, ఎస్. అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో భరోసా



విజయనగరం రూరల్: మండలంలోని రాకోడు పీహెచ్‌సీ సిబ్బంది మంగళవారం దుప్పాడ అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. దీనిలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ అరుణ మాట్లాడుతూ పిల్లలకు ఈ వ్యాక్సిన్‌తో భరోసా వస్తుందని, వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు విధిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

దివ్యదర్శనం ఓ వరం

విజయనగరం టౌన్ : పేద భక్తులకు దివ్యదర్శనం ఓ వరమని పైడితల్లి ఆలయ సూపర్‌వైజర్ రామారావు పేర్కొన్నారు. మంగళవారం దత్తిరాజేరు మండలం నుంచి నాలుగు బస్సుల్లో 150 దివ్యదర్శనానికి బయలు దేరారు. దీనిలో భాగంగానే వారంతా స్థానిక పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. తర్వాత మిగిలిన దేవస్థానాలను సందర్శిస్తారని పేర్కొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సాక్షి సంప్రదించవలసిన నెంబర్లు
9912440462
8074834728
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

సాక్షి
విజయనగరం । బుధవారం।
ఆగస్టు । 23 । 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
→ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
→ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘రెడ్ రివర్’ అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని ‘బీహార్ దుఃఖదాయని’ అని పిలుస్తారు
2) దామోదర్ నదిని ‘బెంగాల్ దుఃఖదాయని’ అని పిలుస్తారు
3) గండక్ నదిని ‘అసోం దుఃఖదాయని’ అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన ‘సుందర్‌బన్స్ డెల్టా’ ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. ‘జయమంగళి’ అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. ‘రెడ్ రివర్’ అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. ‘భీమ’ దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో ‘లూని’ నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యముమన
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. ‘లూని’ నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజీ – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని ‘శిహావ’ ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన ‘మార్బుల్ ఫాల్స్’గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహా పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని ‘కర్ణావతి’ అని పిలుస్తారు
2) వంశధార నదిని ‘లాంగుల్య’ అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో ‘నారాయణి’ అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో ‘జమున’ అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. ‘నాశ్’ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని ‘నేత్రావతి’ అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని ‘టోరి’ అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని ‘మౌ’ అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.





Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore C = 1000$
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
A $\Rightarrow$ total work in
$3 \times 4 = 12$ days.
B $\Rightarrow \frac{1}{6}$ th work in 3days
B $\Rightarrow$ total work in
$6 \times 3 = 18$ days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
$2 \times 5 = 10$ days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
$8 \times 4 + 10 \times 6 + 12 \times 5$
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$
Ans: a

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$
Ans: b

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
Ans: b

13. A : B
$3 \times 4 : 5 \times t$
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x = \text{Rs.}500/-$ ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore ? = (208 + 1) \times 5 = 1045$
Ans: a

16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore ? = 17 + 6 = 23$ ***Ans: e***


17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore ? = 12 \times 2.5 = 30$
Ans: d

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore ? = 25 - 17 = 8$ ***Ans: b***

విద్య, ఉద్యోగ సమాచారం; ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పదిరెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



SAKSHI MEDIA GROUP
www.sakshi.com

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**

బూరెలతో పైడితల్లికి నివేదన



అమ్మవారికి బూరెల నైవేద్యం

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లి అమ్మ వారికి మంగళవారం వేకువ జామునుంచి వేదపండితులు పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం అమ్మకు ప్రీతికరమైన బూరెలను నైవేద్యంగా సమర్పించారు. పుష్పాలంకరణలో అమ్మను చూసిన భక్తులు తన్మయత్వం చెందారు. పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. చదురుగుడి ఆవరణ భక్తులతో కిటకిటలాడింది. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనంగుడిలో అమ్మవారికి నిమ్మకాయలతో అలంకరించారు. జాతర దగ్గర పడుతుండడంతో భక్తులు ఘటాలతో అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నారు. అర్చకులు దూసి కృష్ణమూర్తి, రవిప్రసాద్, మూలా పాపారావు, రమణ, వెంకటరావు, ధనుంజయ్‌లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ సూపర్‌వైజర్ ఎం.అప్పలనాయుడు పర్యవేక్షించారు.

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

చిన్నారుల ప్రతిభకు పట్టం

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017
SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

SAKSHI TELUGU DAILY OFFICE (RC), ZEAR COMPLEX, NEAR SBI FORT BRANCH, FORT JUNCTION , VIZIANAGARAM.
Nagesh: 9666283534 / 9951602843

చెస్‌లో మెరిసిన యశ్వంత్



విజేతను అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ ఎస్.వి.లక్ష్మి

విజయనగరం అర్బన్: చెన్నైలోని మధురైలో ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ ఫైడ్ రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్–2017లో పట్టణానికి చెందిని చాణక్య స్కూల్ విద్యార్థి డి.యశ్వంత్ రెండు పతకాలు సాధించాడు. టోర్నీలో తృతీయస్థానంతో పాటు బెస్ట్ అన్‌రేటెడ్ ప్లేయర్‌గా ప్రసంశలు, నగదు బహుమతి అందుకున్నాడు. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ డి.సత్యా నందరావు, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వి.లక్ష్మి, నిర్వాహణ అధికారి కార్తీక్, పిఈటీ రాజబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

2,3 తేదీల్లో జిల్లాస్థాయి ఖోఖో ప్రీమియర్ లీగ్ పోటీలు

విజయనగరం మున్సిపాలిటీ: రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా స్థాయి ఖోఖో ప్రీమియర్ లీగ్ పోటీలను వచ్చేనెల 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు టి.అనిల్, పి.హరీష్‌లు తెలిపారు. ఈ మేరకు లీగ్ పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను మంగళవారం రాత్రి స్థానిక కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ, గోపాల్, మల్లికార్జునరావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సీనియర్ క్రీడాకారులు తురాల అశోక్‌కుమార్, కాగిత గణేష్ మెమోరియల్ పేరిట అయోధ్యామైదానం వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించే పోటీల్లో విజేతలకు రూ.10 వేలు, రూ.7,500, రూ.5వేలు చొప్పున బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు.

టెన్నీకాయిట్‌లో సత్తాచూపారు

- కేరళలో జరగనున్న సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు నలుగురి ఎంపిక



టెన్నీకాయిట్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న డీఈవో ఎస్.అరుణకుమారి

విజయనగరం మున్సిపాలిటీ: రాష్ట్రస్థాయిలో జరిగిన సబ్ జూనియర్స్ బాల, బాలికల టెన్నీకాయిట్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు అనంతపురం జిల్లా కదిరిలో జరిగిన 13 అంతర్ జిల్లాల పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో పతకాలు దక్కించుకున్నారు. బాలుర విభాగంలో బొబ్బిలి గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.యశ్వంత్ ప్రథమస్థానం దక్కించుకోగా.. కొప్పెర్ల గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.సందీప్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. బాలికల విభాగంలో కొండలక్ష్మీపురంకు చెందిన ఆర్.మౌనిక తృతీయ స్థానం కైవసం చేసుకోగా... అదే ప్రాంతానికి చెందిన జి.శ్రావణి నాలుగో స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు దక్కించుకున్న నలుగురు క్రీడాకారులు త్వరలో కేరళ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ టెన్నీకాయిట్ పోటీలకు రాష్ట్ర జట్టులో చోటు సంపాదించినట్టు జిల్లా టెన్నీకాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గోపాల్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన జిల్లా క్రీడాకారులను డీఈవో ఎస్.అరుణకుమారి అభినందించారు. కార్యక్రమంలో జట్టు కోచ్ ఎం.రామారావు, సూర్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో నెల్లిమర్ల చిన్నారుల ప్రతిభ

- 17 పతకాలు సాధించిన విద్యార్థులు

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీతో పాటు మండలానికి చెందిన చిన్నారులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జరజాపుపేట సత్యా పాఠశాలకు చెందిన విద్యార్థులు సహా 17మంది పతకాలతో మెరిశారు. ఈనెల 19నుంచి 21వ తేదీ వరకు విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జరజాపుపేట సత్యా పాఠశాలతో పాటు పలు గ్రామాలకు చెందిన చిన్నారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో కావ్య, మాధవి, రాణి, పార్వతి, లక్ష్మి, శ్రీవల్లి పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ప్రణవ్, పునీత్, రాజు, గౌతం, శివ, ఆనంద్, సత్య, రోషిత్, నాగరాజు, రమేష్, అప్పలరాజులు పతకాలు కైవశం చేసుకున్నారు. వీరికి అంతర్జాతీయ కరాటే రిఫరీ కాళ్ల మహేష్ శిక్షణ అందించారు. పాఠశాల యాజమాన్యంతో పాటు పెద్దలు చిన్నారులను అభినందించారు.



☛ ఉత్తమ డైరెక్టర్‌గా పీసీ ఆదిత్య
☛ మొదటి చిత్రం.. 'పిల్లలు కాదు పిడుగులు'
☛ ఆర్థికంగా ఆదుకున్నది 'రుతురాగాలు'


కెమేరాతో దర్శకుడు ఆదిత్య

డైరెక్టర్ మేడ్ ఇన్ కమ్మపల్లి

వేపాడ: పీసీ ఆదిత్య.. పరిచయం అవసరం లేని సినీ డైరెక్టర్. ఆయనది మన విజయనగరం జిల్లా వేపాడ మండలం కుమ్మపల్లి గ్రామం. ఒక్కోమెట్టు ఎక్కుతూ సినీ పరిశ్రమలో తనకంటూ స్థానం సంపాదించుకున్నారు. ఇప్పుడు ఉత్తరాంధ్రా కళాకారులతో సందేశాత్మక చిత్రాల రూపకల్పనలో బిజీ అయ్యారు. ఉత్తరాంధ్రలోని అందమైన ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన 'సాక్షి'తో కాసేపు ముచ్చటించారు. తన విద్యార్థి, ఉద్యోగ, సినీ ప్రస్థానాన్ని వివరించారు. ఆయన మాటల్లోనే...

మాది విజయనగరం జిల్లా వేపాడ మండలం కుమ్మపల్లి. తల్లిదండ్రులు పోతుగంటి నర్సమాంబ, రామజోగారావులు. కుమ్మపల్లిలో 40 ఏళ్లపాటు కరణంగా రామజోగారావు పనిచేశారు. ఎంఏ పొలిటికల్ సైన్స్‌ను ఆంధ్రాయూనివర్సిటీలో పూర్తిచేసాను. పాత్రికేయుడిగా పనిచేస్తుండగా జంధ్యాలతో పరిచయం ఏర్పడింది. కె.కోటపాడులో జంధ్యాల సారథ్యంలో తీసిన సినిమాలో అవకాశం వచ్చింది. ఓ వైపు పాత్రికేయునిగా, మరో వైపు సినీ పరిశ్రమలో అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేశాను. 1992 ఆగస్టు 29న సినీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్ వచ్చింది. అప్పట్లో సినీహీరో కృష్ణతో పరిచయం ఏర్పడింది. ఆయన 2002లో నటించిన 'పిల్లలు కాదు పిడుగులు' సినిమాకు డైరెక్టర్‌గా వ్యవహరించాను. ఈ చిత్రానికి నంది అవార్డులు వరించాయి. కాంతారావు, పి.ఎల్.నారాయణ లాంటి కళాకారులతో తీసిన సినిమాకు అప్పటి ప్రభుత్వం పన్ను రాయితీ సైతం ఇచ్చింది. అప్పటి పరిస్థితుల ప్రభావంతో గ్రామం విడిచి వెళ్లి కష్టాలు ఎదురైనా నచ్చిన రంగంలో లక్ష్యాన్ని చేరుకోవడం ఆనందంగా ఉంది.


దాసరితో ప్రశంసలు అందుకుంటున్న డైరెక్టర్ ఆదిత్య(ఫైల్‌ఫొటో)

రుతురాగాలు ఆదుకుంది..

1999లో ఋతురాగాలు సీరియల్‌కు డైరెక్టరుగా వ్యవహరించా. ఇది ఆర్థికంగా ఆదుకుంది. ఈ సీరియల్‌కు నలుగురు వ్యక్తులం డైరెక్టర్లుగా పనిచేసాం. సుమారు 680 ఎపిసోడ్‌లను రెండున్నర ఏళ్ల పాటు తీశాం. సినీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు అలవాటు పడ్డాం. డిజిటల్ టెక్నాలజీపై అవగాహన పెరిగింది. తక్కువ బడ్జెట్‌తో ఆరునెలల 20 రోజుల్లో 6 పాటలతో 'ఇదీ ప్రేమంటే ' సినీమా తీశాం. దాసరి స్ఫూర్తితో షార్ట్ ఫిల్మ్ కల్చరల్ తీయటానికి ఆరురోజుల పాటు 64 సినిమాలు నిర్మించాం. 100 రోజుల్లో 100 షార్ట్ ఫిల్మ్‌స్ తీసిన ఘనత దక్కించుకున్నాం.

ప్రశంసల జల్లు...

2013 సంవత్సరంలో సాయికిరణ్ హీరోగా 'కిట్టుగాడు' సినిమాను 2013 డిసెంబర్ 07న రిలీజ్ చేశాం. దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరణాన్ని 'వైఎస్ మహాప్రస్థానం' పేరుతో నిర్మించిన వీడియో మన్ననలు అందుకుంది. ఇప్పటివరకు పిల్లలుకాదు పిడుగులు, కిట్టిగాడు, ఇదీ ప్రేమంటే, వై.ఎస్.మహాప్రస్థానం, ఆడవిలో ఏం జరిగింది, రేపటి పౌరులు, రెండు తదితర 12 సినిమాలకు డైరెక్టరుగా వ్యవహరించా. 2013లో 100 రోజుల్లో 100 షార్ట్ ఫిల్మ్‌లు తీసినందుకు ఢిల్లీ లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు సొంతమైంది. 2016లో సింగపూర్ ఓపెన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బాహుబలిలోని దండాలయ్య... సినీ గీతాన్ని రైతులకు అనువదించి సందేశాత్మక వీడియోను ఆవిష్కరించాం. దీనికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మెచ్చుకున్నారు. జ్ఞాపికతలతో సత్కరించారు. దీనిని హిందీలో నిర్మించాలని సూచించారు. నచ్చిన రంగంలో కష్టాలు ఎదురైనా ముందుకు సాగవచ్చని, యువత ఆ దిశగా పయనించాలని సందేశమిచ్చారు.


ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్‌తో ఆదిత్య

మట్టి బొమ్మల్నే పూజిద్దాం


విగ్రహాలు తయారుచేస్తున్న రమణమ్మ

బొబ్బిలి రూరల్: గణపతి పూజకు మట్టిబొమ్మలు సిద్ధమయ్యాయి. పలు ప్రాంతాల్లో కుమ్మర్లు, కళాకారులు మట్టి విగ్రహాలను సిద్ధం చేశారు. అమ్మకానికి పెట్టారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పర్యావరణ ప్రేమికులు ఉచితంగా పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల పంపిణీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలంటూ పర్యావరణ ప్రేమికులు పిలుపునిస్తున్నారు.

పంపణీకి 'పీసీబీ' సిద్ధం


పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయక ప్రతిమలు

విజయనగరం అర్బన్: పర్యావరణాన్ని పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తామని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ప్రాంతీయ కార్యాలయ ఇంజనీర్ టి.సుదర్శనం మంగళవారం తెలిపారు. 24న పట్టణంలోని పలు కూడళ్లలో ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. 12 వేల ప్రతిమలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పంపిణీకి పలు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు విజయనగరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, కలెక్టరేట్ కార్యాలయం, రింగ్‌రోడ్డు, రైతుబజారు, మూడులాంతర్ల జంక్షన్, బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్, చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్, శ్రీకాకుళం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ఏడు రోడ్ల కూడలి, మున్సిపల్ కార్యాలయం ఎదుట, చిలకపాలెం జంక్షన్లలో పంపిణీ చేస్తామన్నారు. భక్తులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మట్టి బొమ్మలతో పర్యావరణ పరిరక్షణ


కన్యకపరమేశ్వరి కోవెల వద్ద మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

విజయనగరం టౌన్: మట్టిబొమ్మలు పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గాజుల రేగ నారాయణ పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు అన్నారు. కృష్ణమయ్య సంకీర్తనల పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారీలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రచార కన్వీనర్ రామానాయుడు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన బొమ్మలను నిషేధించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక కన్యకపరమేశ్వరీ అమ్మవారి ఆలయం ఆవరణలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, కోశాధికారి పచ్చిగుళ్ల రామారావు, కార్యదర్శి వెత్సా సత్యనారాయణమూర్తి, ఎంసీహెచ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

నేడు 'సాక్షి' ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విజయనగరం టౌన్: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా.. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలనే స్ఫూర్తిని నింపేందుకు సాక్షి దిన పత్రిక ముందడుగు వేసింది. స్పార్క్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మట్టి గణపతి ప్రతిమలను కోట జంక్షన్ వద్ద గల జీయర్ కాంప్లెక్‌లోని 'సాక్షి' కార్యాలయం ఎదురుగా భక్తులకు అందజేయనుంది. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోగలరు.

సెల్ఫీ గణేశా...



మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్

ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ రేపు

విజయనగరం మున్సిపాలిటీ: యూత్‌ఫర్ హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయనగరం పట్టణంలోని సింహాచలం మేడ జంక్షన్‌వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని సొసైటీ అధ్యక్షుడు గణేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకవ్రత కథ పుస్తకం కూడా అందజేస్తామన్నారు. పట్టణ ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రెండువేలు ప్రతిమలు సిద్ధం

చీపురుపల్లి: పట్టణానికి చెందిన సురేష్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసేందుకు చీపురుపల్లిలో 2 వేలు మట్టి వినాయక ప్రతిమలను సిద్ధంచేయించారు. బుధవారం నుంచి మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తామని సంస్థ వ్యవస్థాపకుడు గవిడి సురేష్ తెలిపారు. అలాగే, ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీకి సిద్ధమైనట్టు ఆ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ వెల్లడించారు.

మట్టి ప్రతిమలను పూజిద్దాం


మట్టివినాయకుడిని తయారుచేస్తున్న ఎస్.ఐ

జామి: వినాయకచవితి సందర్భంగా ప్రజలు అందరు మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలని ఎస్ఐ ఎస్.రాజు పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఎస్ఐ స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగులు, రసాయనలతో పూసిన విగ్రహాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని, చర్మవ్యాధులు వ్యాప్తిచెందుతాయన్నారు. ప్రతిఒక్కరూ మట్టివిగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు.

శ్రీమయూరీ విద్యార్థులకు రాష్ట్రస్థాయి బిరుదులు

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయుల సమక్షంలో శ్రీ మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ ఈ నెల 26న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో 'అన్నమయ్య పద నృత్య యజ్ఞం' నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జిల్లా నుంచి శ్రీ మయూరీ నృత్యాలయ శ్రీదేవీకృష్ణకు నాట్యగురువుగా 'శ్రీకళా సారథి' బిరుదుతో నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న 11 మంది విద్యార్థినులకు 'కళా మయూరి' బిరుదుతో సత్కరించనున్నారు. ఈ మేరకు నిర్వాహకుల నుంచి మంగళవారం ఉత్తర్వులు అందాయని నాట్యగురు శ్రీదేవీ తెలిపారు. జిల్లా నుంతి తమ సంస్థకు అవకాశం కల్పించినందుకు మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షుడు ఎన్.అరుణ కల్యాణికి కృతజ్ఞతలు తెలిపారు.

అవార్డులు, బిరుదులు అందుకోబోతున్న విద్యార్థులతో శ్రీమయూరీ నృత్యాలయ నిర్వహకురాలు శ్రీదేవీకృష్ణ



ప్రథమ స్థానంలో నిలబెట్టండి


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అరుణకుమారి

☛ బాలికల జట్టు కోచ్ అండ్ మేనేజర్‌లుగా మహిళా పీఈటీలు వ్యవహరించాలి
☛ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో డీఈఓ ఎస్.అరుణకుమారి


విజయనగరం మున్సిపాలిటీ: క్రీడల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలబెట్టాలని డీఈవో ఎస్.అరుణకుమారి పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఆడిటోరియంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాలకు చెందిన పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడా జట్ల ఎంపిక వేదికలు, తేదీలు ఖరారుతో పాటు పాఠశాల స్థాయి క్రీడాకారులకు నిర్వహించే గ్రిగ్స్ పోటీలపై చర్చించారు. 34 క్రీడాంశాల్లో వెయ్యి మంది క్రీడాకారులు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనగా 65 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు అర్హతసాధించారన్నారు. ఇకపై ఆన్‌లైన్‌లో క్రీడాకారుల వివరాలను నమోదు చేయాలన్న అంశాన్ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న జిల్లా బాలికల జట్టుకు కోచ్ అండ్ మేనేజర్‌లుగా మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు వెల్లాల్సిందేనన్నారు. వివిధ క్రీడా సంఘాలన్నీ సంయుక్తంగా ఈ పోటీల విజయవంతం చేయాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఒక్కో క్రీడాంశానికి సంబందించి ముగ్గురు క్రీడాకారులు మాత్రమే హాజరుకావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అయితే 9, 10 , ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఒక్కొక్కరి నుంచి రూ.3 చొప్పున వసూలు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం అందించాలని సూచించారు. జోన్–1 కస్పా, జోన్–2 ధర్మవరం, జోన్–3 గజపతినగరం, జోన్–4 చీపురుపల్లి, జోన్–5 ఉద్దవోలు, జోన్–6 పార్వతీపురం ప్రాంతాల్లో ఈ ఏడాది పోటీలు నిర్వహించేందుకు సంబంధిత పాఠశాల హెచ్‌ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు సహకారం లేకున్నా ప్రజా సహకారంతో అన్ని క్రీడా పోటీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎన్.సూర్యారావు మాట్లాడుతూ పాఠశాల క్రీడలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని, క్రీడా రంగంల్లో జిల్లా ప్రగతి పథంలో నడిచేందుకు అందరూ కలిసిగట్టుగా కృషి చేద్దామన్నారు. సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లింగేశ్వరరరెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి కేవీ ప్రభావతి, వీడీ ఎస్ఎస్ఏ కార్యదర్శి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.


హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు

24 నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

● షెడ్యూల్ ఖరారు

విజయనగరం మున్సిపాలిటీ: పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దోహదపడే స్కూల్‌గేమ్స్ అండర్–14, 17, బాల, బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల వేదికలు, తేదీలు ఖరారయ్యాయి. డీఈవో ఎస్. అరుణకుమారి నేతృత్వంలో జరిగిన సమావేశానికి జిల్లా వ్యాప్తంగా గల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాల పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకాగా... అందరి ఆమోదం మేరకు వేదికలు నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.వి.ప్రభావతి జాబితాను ప్రకటించారు. ఆయా క్రీడాంశాల్లో ఆసక్తి గల క్రీడాకారులు ఆయా తేదీల్లో ఎంపిక ప్రాంగణం వద్దకు హాజరుకావాల్సి ఉంటుందని సూచించారు. అండర్–14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2004 తరువాత, అండర్–17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2001 తరువాత జన్మించి ఉండాలన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు విధిగా ఆధార్‌తో పాటు ముందు తరగతి మార్కుల జాబితా, వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 97016 56856 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.


శిక్షణలో పాఠశాల విద్యార్థులు

ఎంపిక పోటీల షెడ్యూల్

తేదీ	కీడాంశం	విభాగం	వేదిక
24	క్రికెట్	అండర్–14	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
24	బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్	అండర్–14/17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
24	లాన్‌టెన్నిస్	అండర్–14/17	సిటీ క్లబ్
24	బాక్సింగ్,హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్	అండర్–14/17	రాజీవ్‌స్టేడియం
26	హకీ , ఫెన్సింగ్, ఖోఖో	అండర్–14/17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
26	వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్	అండర్–14/17	కొండవెలగాడ (నెల్లిమర్ల)
26	ఆర్చరీ	అండర్–14/17	సీతానగరం
28	యోగా, కబడ్డీ	అండర్–14/17	మున్సిపల్ కస్పా స్కూల్
28	తైక్వాండో, స్కేటింగ్	అండర్17	విజ్జిస్టేడియం
29	క్రికెట్	అండర్–17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
29	టెన్నీకాయిట్	అండర్–14/17	ఎంఆర్‌కళాశాల స్టేడియం
29	సాఫ్ట్‌బాల్	అండర్–14/17	పారాది (బొబ్బిలి మండలం)
30	వాలీబాల్	అండర్–14	రాజీవ్‌స్టేడియం
30	బ్యాడ్మింటన్	అండర్–14/17	డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియం
30	స్విమ్మింగ్	అండర్–14	డీఎస్‌ఏ అక్వా కాంప్లెక్స్
31	ఖోఖో	అండర్–17	మున్సిపల్ కస్పా స్కూల్
01–09	వాలీబాల్	అండర్–17	రాజీవ్ స్టేడియం
01–09	కబడ్డీ	అండర్–17	ఎం.ఆర్.కళాశాల స్టేడియం
04–09	తైక్వాండో	తైక్వాండో–14	ఎంఆర్‌కళాశాల స్టేడియం
04–09	అథ్లెటిక్స్	అండర్–17	విజ్జిస్టేడియం
04–09	చెస్	అండర్–14/17	జొన్నవలస
06–09	అథ్లెటిక్స్	అండర్–14	విజ్జిస్టేడియం
06–09	రైఫిల్ షూటింగ్, జూడో, బాస్కెట్‌బాల్	అండర్–14/17	విజ్జిస్టేడియం